# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

02 గురువారం, మే 2024 పేజీలు: 08



## అభివృద్ధి వైసిపితోనే సాధ్యం : ఎం.పి



కడప, మేజర్‌న్యూస్ : కడప పట్టణంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, నగరంలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు వెళ్లి ఐదేళ్ల కాలంలో వైయస్సార్ సిపి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు అలాగే ప్రస్తుత మేనిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ జోరుగా ప్రచారాన్ని కొనసాగించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను పేదలకు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రిదేనన్నారు. ఈ ప్రచారంలో ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామ చంద్ర రెడ్డి, కార్పొరేటర్స్, నాయకులు, కార్యకర్తలు తదితరులు.

## తెలుగుదేశంను గెలిపించండి

### పుట్టా సుధాకర్ యాదవ్



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు మండలం విశ్వనాథపురం ఎస్సీ కాలని, గంగవరం తదితర గ్రామాలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్, పార్టీ కార్యకర్తలు కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు తల్లికి వందనం కింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి సంవత్సరానికి 15000 చొప్పున ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ప్రతి మహిళ ఎక్కడికి వెళ్లిన ఆర్టీసి బస్సులలో చార్జీలు లేకుండా ఉచితంగా ప్రయాణించవచ్చున్నారు. నిరుద్యోగ భృతి కింద ప్రతి ఒక్క యువకునికి 3000 రూపాయలు, ఇవ్వడం జరుగుతుందని వికలాంగులకు నెలకు 6000 పింఛను, వృద్ధులకు 4000 పింఛను లాంటి మరెన్నో పథకాలు మనకు రావాలంటే మళ్ళీ అందరం తిరిగి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాలని చెప్పారు ఆయన ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రం గాడిన పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, ధనపాల జగన్, ఎన్డీయే కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు బహిరంగ సభను జయప్రదం చేయండి



కడప అర్బన్ మేజర్‌న్యూస్: తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు బహిరంగ సభను జయప్రదం చేయాలని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసులు రెడ్డి, కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవిరెడ్డి లు కోరారు బుధవారం నగరంలోని ద్వారకా నగర్‌లో ఉన్న తమ గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు కూటమితోనే ప్రజా పాలన అని బిజెపి జనసేన టిడిపిల విజయమవుతుందని ఆశాభా వం వ్యక్తంచేశారుసార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించి అధికారంలోకి రావడంతథ్యమని చంద్రబాబు దూరదృష్టితో సంపద సృష్టించగల రని, కూటమిప్రభుత్వంతోనే ప్రజా పాలన రాగలదని అన్నారు. కూటమితాజాగా విడుదల చేసి 7లో

## జయచంద్ర రెడ్డికి బ్రహ్మరథం పట్టిన టిడిపి శ్రేణులు



తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లె మండలం కోసువారి పల్లెలో బుధవారం టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డికి స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతించి బ్రహ్మరథం పట్టారు. ఉదయం ఆయన కోసువారిపల్లి పంచాయతీ పురవీధులతోపాటు పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింట ప్రచారంలో మీలో ఒక్కడిని మీరు పిలిస్తే పలికే వాడిని మీ సమస్యలు దగ్గరుండి పరిష్కరించే మీ బిడ్డను ఒక్కసారి ఆశీర్వదించండని అభ్యర్థించారు. నేడు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో రైతులు, కూలీలు, విద్యార్థులు, నిరుద్యోగులు, బిసి ఎస్సి, ఎస్టీ మైనారిటీ అణగారిన వర్గాల సంక్షేమమే మీ భవిష్యత్తుకు పునాది కాగలదని తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నన్ను సైకిల్ గుర్తు, బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. గత ఐదేళ్లలో మారుమూల పంచాయతీల అభివృద్ధి ఎక్కడ జరిగిన దాఖలు లేవని స్థానిక సంస్థలను ప్రభుత్వం నిర్వీర్యం చేసి గ్రామ సీమలు వెలవెల పోతున్నట్లు చెప్పారు. టిడిపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక సంస్థలను బలోపేతం చేసి మారుమూల గ్రామాల అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజల సుపరిపాలన చంద్రబాబుతోనే సాధ్యమని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా బాల్ రెడ్డి గారి పల్లి పంచాయతీలో సైతం ప్రజలు ప్రతి ఇంటి గడపలో జయ చంద్రారెడ్డికి ఘన స్వాగతం లభించింది. నా మీద నమ్మకంతో మా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నాకు టికెట్ కేటాయించారని 7లో

## అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలంటే బాబు రావాలి

### కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: ప్రపంచ కార్మిక వర్గాలు తమ హక్కుల సాధన కొరకు చేసిన అలుపెరుగని పోరాట ప్రతిఫలమే మేడే అని పులివెందుల కూటమి ఎమ్మె ల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. బుధవారం పులివెందుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికు లకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన పోస్టర్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల కార్మికులకు, ప్రజలకు మంచి జరగాలంటే బాబు రావాలి, అది ఒక తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని ఉన్నారు. కార్మిక, కర్షక, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యే యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని ఆంధ్ర ప్రదే శ్ రాష్ట్రానికి రాజధాని కావాలి అంటే బాబు రావాలని, పేదవారికి ఇసుక అందాలి అంటే బాబు రావాలని, విక లాంగులకు ఫించన్ 6000, వృద్ధులకు ఫించన్ 4000 అందాలి అంటే బాబు రావాలని, జాబు రావాలి అంటే బాబు రావాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ ము, సంవత్సరానికి 3 సిలిండర్లు అందాలి అంటే బాబు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకు లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థుల గెలుపు తోనే అభివృద్ధి సాధ్యం

### జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపుతోనే జమ్మలమడుగు నియోజకవర్గ, కడప జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఎన్డీఏ కూటమి బిజెపిజమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెద్దముడియం మండలంలో రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు నియోజకవర్గంలోని పెద్ద మోడీ మండలం కొండ సుకేసుల గ్రామంలో జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి దేవగుడి భూపేష్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపుతోనే కడప జిల్లా అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గత ఐదేళ్లలో వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి పథకాలు అందలేదని, కేవలం రాజకీయంగా పలుకుబడి ఉన్న వారికి మాత్రమే సంక్షేమ ఫలాల లబ్ది చేకూరిందని తెలిపారు. కావున నియోజకవర్గంలోని ఓటర్లు ఎమ్మెల్యేగా తనను కమలం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు కడప ఎంపీగా సైకిల్ గుర్తుపై తమ విలువైన ఓట్లు వేసి వేయించి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు బిజెపి నాయకులు, టిడిపి నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమించాలి

## సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్

కడప ఏడురోడ్ల మేజర్ న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నా యని సిఐటియు జిల్లా ప్రధాన కౌర్యదర్శి మనోహర్ విమర్శిం చారు. బుధవారం మేడే సందర్భం గా నగరంలో కౌర్పొ రేషన్ కార్యాలయ సమీప నుంచి ర్యాలీ నిర్వహించారు. నాయకులు, కార్మికులు ఎర్రజెండాను చేతబూని ర్యాలీలో కొనసాగారు. ఈ ర్యాలీ కోటిరెడ్డి సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, ఏడు రోడ్లు కూడలి మీదుగా పాతబస్టాండ్లోని సిఐటియు కార్యాలయం వరకు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. సభకు అంగన్వాడీ యూనియన్ నగర కోశాధికారి అంజనీదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ కార్మికుల రక్తదర్పణంతో మేడే ఏర్పాటైందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు కార్మికుల చట్టాలను 4 లేబర్ కోడ్స్ గా కుదించారని చెప్పారు. పార్లమెంట్ మూజువాణి ఓటతో ఆమోదించారని తెలిపారు. యాజమాన్యాలకు అనుకూలం గా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. సిఐటియు జిల్లా అధక్షులు శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యక్షులు రామమోహన్, కోశాధికారి అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మిదేవి, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరెడ్డి, ఐద్వా జిల్లా అధ్యక్షులు ఐ.ఎన్.సుబ్బమ్మ సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్జిల్లా కోశాధికారి గోపి,నగర అధ్యక్షులు సుంకర రవి , సుబ్బారెడ్డి, మాట్లాడుతు కార్మికుల హక్కులు కాపాడడం అది ఒక్క సిఐటియుతోనే సాధ్యమని పేర్కొన్నారు.

# నేడు చంద్రబాబు కడప పర్యటన

కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్: తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు గురువారం కడప కు రానున్నారు కడప లో స్థానిక టిడిపి నేతలు ఏర్పాటు చేయనున్న బహిరంగ సభ లో చంద్రబాబు ప్రసంగించ నున్నారని ఆపార్టీ నేతలు తెలిపారు ఇందులో వైసిపి ప్రభుత్వం అనుసరి స్తున్న వ్యతిక విధానాలను ఎండగట్ట నున్నారు ఉమ్మడి కూటమి రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎన్ని పథకాలు ఉన్నాయి అవి ప్రజలకు ఎలా ఉపయోగపడతాయో ఈ బహిరంగ సభలో చంద్రబాబు ప్రస్తావించ ను న్నారని వారు తెలిపారు

# తెలుగుదేశం పార్టీకి అవకాశం ఒక్క ఇవ్వండి

## బీటెక్ రవి సతీమణి మారెడ్డి లతా రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల నియోజక వర్గం పులివెం దుల మున్సిపాలిటీ పరిధిలోని రోటరిపురంలో బుధ వారం పులివెందుల టీడీపీ ఎమ్మె ల్యే అభ్యర్థి బీటెక్ రవి సతీమణి మారెడ్డి లతా రెడ్డి, కుమారుడు మారెడ్డి రామ్ రెడ్డి. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి సతీమణి లతా రెడ్డి ప్రతి ఇంటికి తిరుగుతూ వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి అవకాశం ఇవ్వాలని అప్పుడే మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు మరియు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రైతులకు యువతకు అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని న్యాయం వైపు నిలబడి అభివృద్ధికి మీ వంతు సహాయంగా మీ అమూల్యమైన ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి ఎంపీ అభ్యర్థిగా భూపేష్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపాలిటీ టీడీపీ, బీజేపీ, జనసేన, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైకిల్ గుర్తుకు ఓటేయండి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు సైకిల్ గుర్తుకు ఓటేయాలని తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి, కడప పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి కోరారు. బుధవారం వారు మండలంలోని తాళ్ళమాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో అరాచకపాలనను తరిమికొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నంద్యాల కొండారెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి మండల కన్వీనర్ బోడేల బాబుల రెడ్డి పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జబీబుల్లా మాజీ సర్పంచ్ మార్తల లక్ష్మిరెడ్డి నాయకులు పగిడాల దస్తగిరి, స్థానిక నాయకులు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మల్లిఖార్జున మాజీ ఎంపిటిసి మంచి వెంకటసుబ్బయ్య జనసేన మంచి శివకుమార్ చిన్న వెంకటసుబ్బయ్య దస్తగిరి దండుశ్రీను యంయంరావు రమేష్, మంచి సుబ్బారాయుడు ఈశ్వరరెడ్డి ఎల్లారెడ్డి గంగిరెడ్డి ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుండి ఎన్డీఏలోకి భారీగా చేరికలు

యర్రగుంట్ల మేజర్ న్యూస్ నగర పంచాయతీ పరిధిలోని ఐసిఎల్ కర్మాగార యూనియన్ నాయకులు, కార్మికుల కుటుంబాలు మల్లు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎన్డీఏ కూటమికి మద్దతు పలికారు. జమ్మలమడుగు ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆదినారాయణ రెడ్డిని దేవగుడిలోని తన నివాసంలో కలిసి కార్మిక సమస్యలను విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఆదినారాయణ రెడ్డి తమ సమస్యల పరిష్కారానికి తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి గెలుపుకు తమ వంతు కృషి చేస్తామని తన మద్దతును ప్రకటించారు. మం డల పరిధిలోని సుంకేసుల గ్రామానికి చెందిన పలు కుటుం బాలు, పట్టణంలోని 6,7,8,9 వార్డులలోని యువత ఎన్డీఏ కూటమిలో చేరారు. జమ్మల మడుగు ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి సమక్షం లో దేవగుడిలోని ఆయన నివాసంలో అందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరం గా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు తీరుస్తానని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సమచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరము కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని తెలిపారు.

### కోడూరు సర్పంచ్ ఎన్డీఏలో చేరిక

మండల పరిధిలోని కోడూరు గ్రామ సర్పంచ్ కొత్తపు వాసుదేవ రెడ్డి బుధవారం వైసిపిని వీడి ఎన్డీఏ కూటమిలో చేరారు. జమ్మలమడుగు ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.



సర్పంచ్ వాసుదేవుడితోపాటు తన అనుచర వర్గం 50 కుటుంబాలు ఎన్డీఏలో చేరడంతో ఆదినారాయణ రెడ్డి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే ఆర్థిక సంఘం నుండి నేరుగా పంచాయతీకి నిధులు మంజూరు చేస్తామని, గ్రామ అభివృద్ధికి కచ్చితంగా తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ మునుపు ఆదినారాయణ రెడ్డి చేసిన అభివృద్ధిని మెచ్చి ఎన్డీఏలో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లు గోపాల్ రెడ్డి,శివారెడ్డి, రాజారెడ్డి, గంగనపల్లి శివుడు, టీడీపీ మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి,బిజెపి మండల ఇంచార్జ్ జగన్ రెడ్డి పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

## పుట్టా సుధాకర్ యాదవ్



ఖాజీపేట మేజర్ న్యూస్ : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని మైదుకూరు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. బుధవారం ఖాజీపేట మండలం కూనవారిపల్లి బూతుకు సంబంధించి నాగ పట్నం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు తలుపుల చంద్రశేఖర్, ముప్పల శ్రీనివాస రాజు, చంద్రమోహన్, మురళీకృష్ణ, ఓబునాయుడు,సుమన్ తదితర వారి అనుచరులు సుమారు 70 కుటుంబాలు మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లా డుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తుందని నన్ను నమ్మి నా వెంట నడిచిన నాయకులను కార్యకర్తలను అన్ని రకాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఖాజీపేట మండలంలో తెలుగు దేశం పార్టీ మెజారిటీ సాధించేందుకు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, ఇరగం రెడ్డి గోవిందరెడ్డి, దుగ్గిరెడ్డి మురళీ మోహన్ రెడ్డి,గంగవరం ఆది నారాయణ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,రామ చంద్రనాయుడు, పిచ్చినాయుడు,నంద్యాల సుబ్బయ్య గంగి నాయుడు రామ సుబ్బయ్య జానకిరాము దాసరి శ్రీనివాసులు తో పాటు సీనియర్ తెదేపా నాయకులు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు..

# ఓసూరి చిన్న కాశయ్య కాంగ్రెస్ పార్టీలో చేరిక



కలసపాడు మేజర్ న్యూస్ బద్వేలు నియోజకవర్గంలోని కలసపాడు మండలం ఎగువ రామాపురం గ్రామా మాజీ సర్పంచ్ స్వర్గీయ ఒసూరి అబ్రహాం గారి తో బుట్టువు తమ్ముడు చిన్న కాశయ్య రాజకీయ సామాజిక సేవకుడు సీనియర్ దళిత నాయకులు బద్వేలు బీజేపీ నియోజకవర్గ స్థాయి బూత్ కన్వీనర్ ఓసూరి చిన్న కాశయ్య రాజకీయాలలో చురుకైన పాత్రను పోసిస్తూ అనేక సామాజిక చైతన్య కార్యక్రమాలలో పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్యే, యస్ పి కమిషన్ స్టేట్ డైరెక్టర్ కమలమ్మ గారి పిలుపు మేరకు బీజేపీ నియోజకవర్గ బాధ్యతల నుంచి తప్పుకొని సోమవారం రామాపురంలో తన వర్గీయుల తో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా విజయం కోసం ప్రత్యేక కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# ఎల్లప్పుడూ ప్రజాసేవలోనే సుగవాసి కుటుంబం

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ప్రసాద్ బాబు



వీరబల్లి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరవల్లి మండలం పంచాయతీ షికార్ పాలెం, నాయన వారిపల్లి, తూర్పు హరిజనవాడ, పరమడ హరిజనవాడ, పల్లెలో ఇంటింటికి తిరిగిన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సువాసి ప్రసాద్ బాబు ఎన్నికల ప్రచారం ప్రారంభిం చారు. ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి తెలుగుదేశం పార్టీ సుగవాసి బాలసుబ్రమణ్యం మరియు రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఓట్లు వేసి వేయించి ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజా సేవలోనే ఉంటుందని తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు మరియు ఉమ్మడి మేనిఫెస్టోలో 25 రకాల ప్రజా సంక్షేమ పాలన అందించేం దుకు సిద్ధంగా ఉన్నారని అన్ని వర్గాల ప్రజలందరూ ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థుల గెలిపించాలని తెలియజేశారు. షికారుపాలెంలో ఇంటింటికి తిరిగి మహిళలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొని బాణసంచాలు పేల్చి పూలమాలలు వేసి పూలు చల్లి మంగళ హారతులతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ప్రసాద్ బాబుకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు బిజెపి నాయకులు కార్యకర్తలు

# ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలి

రాజుపాళెం,మేజర్ న్యూస్: జరగబోయే పార్లమెంటు, శాసనసభ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీ నాయకులు సహకారం అందించాలని ప్రొద్దుటూరు డివిజనల్ పోలీస్ అధికారి డి. మురళీధర్ కోరారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రమైన రాజుపాళెంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ అందరము ఎన్నికల నియమావళి లో ఉన్నామని దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలన్నారు. ఎన్నికల సమయంలో ఒకరిని అవమానించడంఘర్షణలకు పాల్పడడం చేయకూడదన్నారు. పోలింగ్ రోజు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏదైనా తేడా చేస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్దవెబ్ క్యాస్ట్ వీడియోలు ఏర్పాటు చేయడం వల్ల అక్కడ ఏం జరుగుతున్నది వెంటనే ఎన్నికల అధికారులు, పోలీసు ఉన్నత అధికారులకు తెలుస్తుందన్నారు.ఎన్నికల నిబంధనలను వివరించారు. ఓటర్ల స్లిప్పులు గ్రామాల్లో బిఎల్ఓ ల ద్వారానే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ కె. రమణారెడ్డి,ఎస్ ఐ పి.తులసి నాగప్రసాద్, ఏ ఎస్ ఐ లు సిద్దయ్య,సుబ్బారెడ్డి మండలంలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# టిడిపికి ఓటేయండి.. అభివృద్ధిలో భాగస్వాములు కండి

## మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి



రామాపురం మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీకి ఓటు వేయండి అభివృద్ధికి లో భాగస్వాములు కండి అంటు లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే టిడిపి సీనియర్ నాయకులు గడికోట ద్వారకానాథ్ రెడ్డి అన్నారు. మండల ములోని నల్లగుట్టపల్లె పంచాయతీ లోని కస్పా. కొత్తపల్లె. రాచపల్లి పంచాయతీ బీదవాండ్లపల్లి గ్రామాలలో బుధ వారం లక్కిరెడ్డిపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిలేవుల రమేష్ రెడ్డితో కలుసుకొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటి ప్రచారానికి వచ్చిన నాయకులకు గ్రామ ప్రజలు గజమాలలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నల్లగుట్టపల్లె గ్రామములోని జమ్ముగుంటలోని ఉపాధి కూలీల దగ్గరకి వెళ్ళి తెలుగు దేశం పార్టీకి ఓటు వేయాలంటూ కూలీలను అడిగారు. అనంతరం కొత్తపల్లె .నల్లగుట్టపల్లి కస్పాలో ఇంటింటికీ తిరిగి రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రామ ప్రసాద్ రెడ్డి సైకిల్ గుర్తుకు . రాజంపేట బిజెపి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కమలం గుర్తుపైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మద్దిరేవుల రవికుమార్ రెడ్డి. సిలే కాంపల్లి శివారెడ్డి ఎస్ ఆంజనేయ రెడ్డి గడికోట అంజనేయరెడ్డి. మద్దిరేవుల జగన్మోహన్ రెడ్డి. రామ్మోహన్ రెడ్డి. చంద్రమో హన్ రెడ్డి. సూరం రాజశేఖర్ రెడ్డి. సూరం శివారెడ్డి. దేరంగుల శ్రీనివాసులు. దేరంగుల శంకరయ్య. రమణ యాదవ్. నర్సుపల్లి సహదేవరెడ్డి. భవనం వెంకటరామిి ఒడ్డి. సహదేవరెడ్డి. వెంకటసుబ్బయ్య. గోవిందరెడ్డి. రామకృష్ణ గౌడ్. గంప సుబ్బరాయుడు. టిడిపి. జనసేన. బిజెపి. నాయకులు కార్యకర్తలు. పాల్గొన్నారు.

# టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



ములకలచెరువు, మేజర్ న్యూస్, ఏప్రిల్30: ములకలచెరువు మండలంలోని గూడుపల్లి పంచాయతీ లోనీ గ్రామాలలో బుధవారం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సతీమణి కల్పనా రెడ్డి,బావ మంత్రి గిరిధర్ రెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లి నియోజకవర్గంలో రాబోయే ఎన్నికలు నేపథ్యంలో పొలాల్లో వ్యవసాయం చేస్తున్న రైతులను కూలీల పలకరించి వారికి టీడీపీ ప్రవేశ పెట్టిన ఉమ్మడి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల్ని ప్రజలలోకి తీసుకెళ్లి వివరిస్తూ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి కి ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని టిడిపి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆమె కోరారు. గ్రామంలో వున్న ప్రతి కార్యకర్త తెలుగుదేశం,జనసేన, బీజేపీ పార్టీ గెలుపు లక్ష్యంగా పనిచేసి టిడిపి ఉమ్మడి అభ్యర్థి జయచంద్ర రెడ్డి కి సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి కి కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలగిరి సిద్ధా, నాగిరెడ్డి, రెడ్డప్ప, మంత్రి. సునీత రెడ్డి, ఎం కుసుమ, పి.సుజాతమ్మ, సి.జానకి, డి.కిరణ్ మై, కె. లక్ష్మీ ప్రసన్న,సి.కేశవులు, సి.చెన్న కృష్ణ, కట్ట హరి, విజయ్,అన్వర్, నన్నే సాబ్, మాలిక్, ప్రతాప్ నాయుడు, ఫోటో రామకృష్ణ టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# వాలీబాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్, మే 1: తంబళ్లపల్లె మండల కేంద్రం ఐటిఐ గ్రౌండ్లో బుధవారం అన్నమయ్య జిల్లా డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో వాలీబాల్ సమ్మర్ కోచింగ్ క్యాంపును పీఈటి మరియు కోచ్ మహమ్మద్ యూసఫ్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వాలీబాల్ సమ్మర్ కోచింగ్ క్యాంపుకు ములకలచెరువు, అన్నగారి పల్లి, కురబల కోట మండలం అంగళ్లు, మిట్స్ కాలేజ్, రేణుమాకులపల్లి, కన్నెమడుగు, తంబళ్లపల్లి మండలంలోని పలు ప్రాంతాల నుండి సుమారు 75 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ క్యాంపు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు సాయంత్రం నాలుగున్నర గంటల నుండి 6 గంటల వరకు వాలీబాల్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పిల్లలకు పాలు, కోడిగుడ్లు, అరటి పండ్లు పౌష్టికాహారం అందజేయబడుతుందన్నారు.ఈ క్రీడల ద్వారా క్రీడాకారుల్లో మానసిక ఉల్లాసం, వేసవిలో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందుతుందని ఆసక్తి గల క్రీడాకారులు ఈ సమ్మర్ కోచింగ్ క్యాంపు లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక జిల్లా ఆసుపత్రి నందు 138వ అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం (మే డే) వేడుకలను ఐ.టి.యు.సి డివిజన్ కన్వీనర్ జి.క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించు కున్నారు.ఈ సందర్భంగా క్రిష్ణమూర్తి మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి 8 గంటల పనిదినాన్ని సాదించిన రోజే మేడే అన్నారు.కానీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలతో ప్రాణా లను అర్పించి సాధించుకొన్న అనేక కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం కొన్ని కోడ్లు రూపంలో పెట్టుబడిదారి వ్యవస్థకు కొమ్ము కాస్తూ శ్రామికుల యొక్క నడ్డి విరుస్తున్నారని విమర్శించారు.సమాన పనికి,సమాన వేతనం సుప్రీంకోర్టు తీర్పును కూడా లెక్కచేయకుండా కార్మికులకు కనీస వేతనం రూ.26,000/- నోచుకోని పరిస్థితిలో వున్నామన్నారు.కార్మికుల చట్టాలనైతే నేమి వారికి కావలసినటువంటి పి.ఎఫ్,ఇ.యస్.ఐ.వ్యంటి సౌకర్యాలను కొన్ని ప్రైవేట్ కార్పోరేట్ సంస్థలు నిమ్మకు నీరెత్తినట్లు కార్మికుల శ్రమను దోచుకొంటున్నారే కాని వారికి సహకరించిన దాఖలాలు లేవు. కార్మికులు సంఘటితమై ప్రభుత్వ ప్రైవేటు సంస్థల పెట్టుబడిదారి వ్యవస్థలపై తిరిగి పోరాడవలసిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమములో యస్.మౌలాలి,తులసీ క్రిష్ణ, నాగేశ్వర, పాండు రంగారావ్, మనోహర్, రెడ్డెప్ప, లలిత, చోటిమా, గంగు లమ్మ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో కార్మికుల మహా ప్రదర్శన




మదనపల్లె,మేజర్ న్యూస్ : కార్మిక హక్కుల పరిరక్షణ కోసం,మెరుగైన వేతనాలకై, ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేట కరణకు వ్యతిరేకంగా,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవ లంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చికాగో పోరాట స్ఫూర్తితో ముందడుగు వేద్దామని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్ కుమార్,సీపీఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ మురళి,బహుజన రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ శ్రీచందులు పిలుపునిచ్చారు.ప్రపంచ కార్మిక దినోత్సవం 138వ మేడే సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి కార్మిక హక్కుల పరిరక్షణ నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై పోరాడతామని ప్రతిణభూనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చికాగో పోరాట స్ఫూర్తితో ప్రతియేటా ప్రపంచ వ్యాప్తంగా మే 1న మేడే కార్యక్రమం నిర్వహించుకుంటూ ఆనాడు కార్మికులు చేపట్టిన పోరాటం గుర్తు చేసుకుంటూ హక్కుల పరిరక్షణ కోసం పోరాటాలు సాగిస్తున్నారన్నారు.నేడు కేంద్రలో పదేళ్ళ పాటు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ పార్లమెంటులో మందభలం ఉందని కార్మిక సంఘాలతో ఏమాత్రం చర్చించకుండా 44 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మికుల శ్రమను దోచుకుంటూ కార్పొరేట్లకు దాసోహం చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మదనపల్లి ప్రధాన కార్యదర్శి నాగరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు,పృథ్వీరాజు,లోకేష్ శ్రీనివాసులు,సాంబశివ నాయక్, పర్మినెంట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సంజీవ, పోతలప్ప, ప్రసాద్, వెంకటరమణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాగళం సభను విజయవంతం చేయండి

గాలివీడు (మేజర్ న్యూస్)రాయచోటి పట్టణంలో నేడు గురువారం జరగబోయే టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజాగళం రోడ్ షో ,బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మండి పల్లి రాం ప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు.బుదవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లా డుతూ మాజీ సీఎం చంద్రబాబు రోడ్ షో ప్రజాగళం సభ విజయవంతం కావాలని టీడీపీ అధికారంలోకి వచ్చి రాష్ట్రానికి స్వర్ణయుగం కావాలని కోరారు. ప్రజాగలం రోడ్ షో కు తెలుగుదేశం పార్టీ నాయకులు తో పాటు కూటమి నాయకులు పెద్ద యెత్తున తరలి రావాలన్నారు.కార్యక్రమంలో పూలకుంట సర్పంచ్ పార్థసారథి రెడ్డి,మాజీ సర్పంచ్ లు మహమ్మద్ రియాజ్, మహమ్మద్ రఫీ,శ్రీనివాస్ రాజు, మండల ,ఆయా గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ట్రాన్స్ఫార్మర్ బిగించారు కనెక్షన్ మరిచారు

## విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై మండల స్థాయిలో తీవ్ర విమర్శలు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంచిట్వేలి లోని ఆసుపత్రి ఆవరణలో రెండు నెలల క్రితం నూతనంగా ట్రాన్స్ ఫార్మర్ బిగించారు. అధిక లోడు కారణంగా నూతనంగా ట్రాన్స్ఫార్మర్ బిగించి రెండు నెలలు పూర్తి కావస్తున్నా ఇప్పటికీ కనెక్షన్ ఇవ్వలేదు. అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకు పోయినప్పటికీ కూడా వారిలో స్పందన లేకపోవడం బాధాకరం ప్రజా సమస్యల పట్ల బాధ్యత వహించవలసిన అధికారులు ఇలా నిర్లక్ష్య ధరల్లో వ్యవహరించడం సిగ్గుచేటని అక్కడ ప్రజలు తీవ్ర ఆగ్రహావేశా లు వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలనిప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు మండలంలో విద్యుత్ శాఖ అధికారులపై తీవ్ర స్థాయిలో విమర్శలు ఉన్నాయి అనేకచోట్ల పోలోపల్లి రోడ్డు రాపూర్ రోడ్డు లో కొన్ని ప్రదేశాలలో కరెంటు పోల్లకు చెట్లు అల్లుకొని పోయి ఉన్నప్పటికీ కూడా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆగ్రహం ఆందోళన వ్యక్తం చేశారు చిట్వేలి విద్యుత్ శాఖ ఏఈ చలపతిని వివరణ కోరగా పరికరాలు లేక ట్రాన్స్ ఫార్మర్ కు కనెక్షన్ ఇవ్వలేదని తెలిపారు. తక్కువ కరెంటు రావడంతో ఫ్రిజ్, ఫ్యాన్లు, టీవీలు కాలిపోతున్నాయని గ్రామస్తులు తెలిపారు

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించాలి



ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ : ఒంటిమిట్ట మండలం నరసన్న గారి పల్లె గ్రామంలో బుధవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రయ్య, హరిప్రసాద్ ఆధ్వర్యంలో సుగవాసి. శ్రీనివాసులు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారానికి నాయకులు హాజరైన నేపథ్యంలో ఆ గ్రామస్తులు వారికి పూలమాలలతో బాణాసంచాలతో సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం ప్రచారంలో రాజంపేట నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా సుగవాసి .బాల సుబ్రమణ్యం పోటీ చేయడం జరిగిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నియోజకవర్గం ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని అటువంటి సమస్యలు మరల పునరావృతం కాకుండా ఉండాలంటే రాజంపేట నియోజకవర్గంలో పసుపు జెండా ఎగరవేసి అభ్యర్థి బాలసుబ్రమణ్యాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం వస్తే ప్రజల అభివృద్ధిలో ఉంటారన్నారు. శక్తి వంచన లేకుండా తీవ్రంగా కృషి చేసి అధిక మెజార్టీతో గెలిపించినట్లయితే నియోజకవర్గం అభివృద్ధి పదంలో ఉంటుందని కార్యకర్తలు అందరూ ఏకతాటిపై నిలిచి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గజల. నరసింహారెడ్డి కార్యకర్తలు డాక్టర్ గాదె శివకుమార్ వెంకటరమణ (కాంట్రాక్టర్), అడ్వకేట్ రామదాసు, కొత్తపల్లి బొబ్బిలి రాయుడు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించండి



జమ్మలమడుగు, మేజర్ న్యూస్ : జమ్మలమడుగు మున్సిపాలిటి పరిధిలోని 6వ వార్డ్ నందు జమ్మలమడుగు నియోజక వర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి, కడప పార్లమెంట్ ఎన్డీఏ కూటమి ఎంపి అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి తరుపున ఆది నారాయణ రెడ్డి సోదరుడు చదిపిరాళ్ల గోపాల్ రెడ్డి, ఆది నారాయణ రెడ్డి సతీమణి అరుణమ్మ, రామాంజనేయులు రెడ్డి సతీమణి రమాదేవమ్మ ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆదినారాయణ రెడ్డికి కమలం గుర్తుపైన, భూపేష్ సుబ్బరామిరెడ్డికి సైకిల్ గుర్తు పైన మీ అమూల్యమైన ఓటు వేసి వెయ్యించి అత్యధిక మెజారిటీతో గెలి పించాలని ప్రజలను కోరారు. ఈకార్యక్రమం లో జమ్మలమడుగు మండలం, మున్సిపాలిటి ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.


## ఇంటింటా కూటమి ఎన్నికల ప్రచారం



వేంపల్లె మేజర్‌న్యూస్: ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కూటమి నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బుధవారం స్థానిక పిరమిడ్ నగర్, ఉషాకిరణ్, చైతన్య హైస్కూల్, రెడ్డయ్య కాలనీ, ప్రియాతోట తదితర ప్రాంతాల్లో కూటమి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్.రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపి అభ్యర్థి భూపేష్ రెడ్డి లకు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, బిటెక్ రవి సోదరుడు భరత్ రెడ్డి, కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, పట్టణాధ్యక్షుడు ఆర్ వి రమేష్, సీనియర్ నాయకులు ఎస్వీ జయరామిరెడ్డి, డివి సుబ్బారెడ్డి, మహమ్మద్, భాస్కర్, వెంకటశివ, గణేష్, సతీష్, వినోద్ తదితర టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.


## టిడిపి అభ్యర్థులు మాధవి రెడ్డి , భూపేష్ రెడ్డిలను గెలిపిద్దాం

### కడప ఇన్‌చార్జి వి.ఎస్. అమీర్ బాబు



కడప సిటి మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి అభ్యర్థులు కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి రెడ్డి, ఎం.పి అభ్యర్థి భూపేష్ రెడ్డిలను అఖండ మెజార్టీ గెలిపించాలని కడప నియోజకవర్గ ఇన్‌చార్జి వి.ఎస్. అమీర్ బాబు అన్నారు బుధవారం నగరంలోని 27 డివిజన్ గౌస్ నగర్ లో ఇంటి ఇంటింటికి తిరుగి నారా చంద్రబాబు నాయుడుని మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమీర్ బాబు మాట్లాడుతూ కూటమి మేనిఫెస్టో దెబ్బతో వైసిపి గాలిలో కొట్టుకొని పోవడం ఖాయమని కూటమి అభ్యర్థు లందరూ దాదాపు 160 మంది గెలుచి మళ్ళీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని చెప్పారు. ముఖ్యమంత్రి అయితే ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు తల్లికి వందనం కింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి సంవత్సరానికి 15000 చొప్పున ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ప్రతి మహిళ ఎక్కడికి వెళ్లిన ఆర్టీసి బస్సులలో చార్జీలు లేకుండా ఉచితంగా ప్రయాణించవచ్చున్నారు. నిరుద్యోగ భృతి కింద ప్రతి ఒక్క యువకునికి 3000 రూపాయలు, ఇవ్వడం జరుగుతుందని వికలాంగులకు నెలకు 6000 పింఛను, వృద్ధులకు 4000 పింఛను లాంటి మరెన్నో మంచి మంచి పథకాలు మనకు రావాలంటే మళ్ళీ అందరం తిరిగి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని తప్పకుండా చేసుకోవాలని చెప్పారు ఆయన ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రం గాడిన పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, కడప నగర ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది లింగాల శివ శంకర్ రెడ్డి , 6వ డివిజన్ సీనియర్ నాయకులు ఇప్పర్ల నాగేంద్ర నాయుడు, కడప నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, అల్లా బకాష్ ,కడప నగర మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, నరేంద్ర, నూర్ భాషా, ముస్లిం మైనార్టీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ, ఎమ్మెల్యే గెలుపుకై విస్తృత ప్రచారం



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు పట్టణంలో వైసిపి వైసిపి ప్రచారం నిర్వహకులు పంజం సుకుమార్ రెడ్డి రామిరెడ్డి ధ్వజారెడ్డిలో ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా ముమ్మురంగా పట్టణంలో భారీ ఎత్తున ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. బుధవారం స్థానిక వెంకటేశ్వరపురం ఎస్టీ కాలనీ నుండి న్యూ కృష్ణానగర్‌లో ప్రచారాన్ని నిర్వహించారు. అదేవిధంగా పూర్తిస్థాయిలో ఎంపీ మిధున్ రెడ్డిని, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులను గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. సంక్షేమ పథకాలు ఆగకుండా మరో మారు ముఖ్యమంత్రిని వైయస్ జగన్మోహన్ రెడ్డిని పెంచుకోవాలని వారు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోట శివసాయి, మహేశ్వర్ రెడ్డి, కొప్పల శంకరయ్య, కోడూరు మస్తాన్, ప్రతాపరెడ్డి, రఫ్, ప్రసాద్, ఆంజనేయులు, నాగరాజ, రాజారెడ్డి, కృష్ణారెడ్డి, కౌరెడ్డి సిద్దయ్య, తదితరులతోపాటు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ సుధా మెజార్టీతో గెలిపిద్దాం

### ఐఎంఏ డాక్టర్స్ అసోసియేషన్



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : వైయస్ ఆర్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దాసరి సుధ ను అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామని బద్వేల్, పోరుమామిళ్ల ఐఎంఏ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం బద్వేల్ నాగభూషణం ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆప్కాస్ట్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ 2024 మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో డా॥ సుధను గెలిపిద్దామని తెలిపారు. గడిచిన రెండున్నర సంవత్సర పాలనలో ఎక్కడ అవినీతికి తావు ఇవ్వకుండా ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో కృషి చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐఎంఏ డాక్టర్స్ కోసం బిల్డింగ్ కొరకు స్థలం కేటాయించామని ఎమ్మెల్యేని కోరగా అందుకు ఆమె స్పందిస్తూ మళ్ళీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తప్పకుండా స్థలం కేటాయిస్తాన్ని హామీ ఇచ్చారన్నారు. అనంతరం డా॥ సుధ ను శాలువాలతో డాక్టర్స్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్స్ ప్రెసిడెంట్ డాక్టర్ మీనాక్షి రెడ్డి, సెక్రెటరీ వాసుదేవరెడ్డి, మెంబర్స్ డాక్టర్ గోపాలకృష్ణయ్య, డాక్టర్ మునయ్య, డాక్టర్ లక్ష్మీదేవి, డాక్టర్ రమా ప్రతాప్ రెడ్డి, డాక్టర్ పద్మావతి, డాక్టర్ మృదుల, డాక్టర్ చక్రధర్, డాక్టర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్మికుల దినోత్సవం-సిపిఐ



పోరుమామిళ్ల ,మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల జెండా ఆవిష్కరించి, ప్రసంగించారు. అలాగే కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపి దేశ, రాష్ట్ర రాజకీయాల గురించి మాట్లాడి, కార్మికుల కోసం చట్టాలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణాలు అర్పించి, జైలు జీవితాలు గడిపి, కేసులు పెట్టించుకుని కుటుంబాలనే కార్మికుల కోసం త్యాగం చేసిన ఎంతోమంది నాయకులు వలన ఈరోజు కార్మికులు జీవనం సాగిస్తున్నారని, ప్రభుత్వాలలో మార్పు వచ్చినప్పుడే కార్మికుల విలువ తెలుస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, కేశవ, ఏఐటిసి మండల అధ్యక్ష కార్యదర్శులు సఫా, పిరయ్య మహమ్మద్ రఫీ,, చెన్నయ్య రేణుకమ్మ,, అబ్దుల్ ఖాదర్, చంద్ర, నరసింహులు, వెంగయ్య అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు ప్రజాసంఘాల తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కమలాపురం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పు త్తా చైతన్య రెడ్డి తల్లి సరళమ్మ, ఆయన సతీమణి శ్రీ చైతన్య పేర్కొన్నారు. బుధవారం మిట్టమీద పల్లె, రంపతాడు, గంగులయ్య గారి పల్లె, మమ్ము సిద్దిపల్లె, కాండ్లోపల్లె తదితర గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారికి ఘన స్వాగతం లభించింది. పు త్తా చైతన్య రెడ్డికి ఓట్లు వేసి గెలిపిస్తే కమలాపురం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి కి ఆయన కృషి చేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎస్వీ గంగిరెడ్డి, అన్నమయ్య, పార్థసారధి రెడ్డి, భయపు రెడ్డి , ఎగువపల్లె విశ్వనాథరెడ్డి, చంద్రతదితరులు పాల్గొన్నారు.

# అపద్దాల కోరు చంద్రబాబును ప్రజలు నమ్మరు

## కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ బి అంజద్‌బాష, అభ్యర్థి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



కడప సిటి మేజర్ న్యూస్ : అపద్దాలు కోరు, మోస కారి టిడిపి నేత చంద్రబాబు నాయుడు ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బాబు వాగ్దానాలు నీటిమీద రాతలేనని, డిప్యూటీ సీఎం ఎస్ బి. అంజాద్ భాష, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మేయర్ సురేష్ బాబు లు విరుచుకుపడ్డారు . 2014 అధికారంలోకి వచ్చిన టిడిపి ఏ ఒక్క వాగ్దానం నెరవేర్చలేదని దుయ్యబట్టారు. టిడిపి జనసేన బిజెపి కలిసి వచ్చిన గెలిచేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ధీమా వ్యక్తం చేశారు. 44 వ డివిజన్ వైసిపి ఇన్చార్జి వెల్లాల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కడపలో 44, 45 డివిజన్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బాలాజీ నగర్ మొత్తం సుడిగాలి పర్యటన చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మరో మారు కడప ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను, కడప ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డి ని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మంత్రి అంజాద్ భాష, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందాలన్నా మరో మారు జగన్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాష్ట్రం తో పాటుగా, కడప జిల్లా కడప నగరం మరింత అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మరొకసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంది వారి సమస్యలను పరిష్కరిస్తామని మాటిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రామ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి, నిత్యానంద రెడ్డి, పులి సునీల్ కుమార్, వైకాపా నాయకులు జై జై రెడ్డి, వెల్లాల రామకృష్ణారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నాగేంద్రారెడ్డి, వీరబల్లి బసిరెడ్డి, వీరబల్లి సునీల్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, జై చంద్రారెడ్డి, శ్రీరంజన్ రెడ్డి, గోపాలకృష్ణ, మునిశేఖర్ రెడ్డి అర్జున్, నాగరాజు, జాషువా, లక్ష్మీనారాయణ, సుబ్బారెడ్డి, ఏ ఎం కిరణ్, పస్తం అంజి, మనోజ్ కుమార్, సంపత్, షఫీ, మహిళా నాయకులు తెలుగు పులి వెంకటసుబ్బమ్మ, నారాయణమ్మ, రాజేశ్వరి, విజయ కుమారి, కృష్ణవేణి, చైతల్య, సునీత, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి అధికారంలోకి రాకపోతే రాష్ట్రం అంధకారమే

## ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో డిఎల్, పుట్టా



ఖాజీపేట మేజర్ న్యూస్: రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకపోతే రాష్ట్రం అంధకారంలోకి నెట్టివేయబడుతుందని మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధి లోని ఆంజనేయ హెటల్ సమీపంలో గల జి.ఎ ఫంక్షన్ హాల్‌లో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం ఖాజీపేట ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైదుకూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్, మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ ను మాజీ మంత్రి డీల్ రవీంద్రారెడ్డిని ఆర్యవైశ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం డిఎల్ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనపై అవగాహన లేని మూరు?డని రైతులపై ప్రేమ ఉన్నట్లు నటిస్తూ రైతులను దగా చేస్తున్నాడని రైతుల పాస్ పుస్తకా లపై జగన్ ఫోటో ఎందుకని ప్రశ్నించారు. మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తు కు ఓటేస్తే అదే ఫ్యాన్‌కు ఉరి వేసుకోవాల్సి వస్తుందని ప్రజలను హెచ్చరిం చారు రాబోయే సార్వత్రిక ఎన్నికలలో కచ్చితంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ఆర్యవైశ్యులందరూ పుట్టా సుధాకర్ యాదవ్ కు మద్దతు తెలిపి సుధాకర్ యాదవ్ గెలుపుకు కృషి చేయాలని డిఎల్ తెలిపారు. పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ఖాజీ పేట లోని ఆర్యవైశ్యులతో మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి ఎంతో ఆత్మీయ భావం కలిగి ఉండేవారని అదే విధంగా నేను కూడా ఎల్లవేళలా ఆర్యవైశ్య లతో ఆత్మీయ భావం కలిగి ఉంటానన్నారు. ఖాజీపేటలో ఎవరైనా ఆర్య వైశ్యులను భయభ్రాంతులకు గురి చేస్తే నేను ముందుండి మీకు అండగా ఉంటానని సుధాకర్ యాదవ్ తెలిపారు .ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, గంగవరం ఆదినారాయణరెడ్డి ఐ టీడీపీ మండల కన్వీనర్ పాపన మల్లికార్జున రెడ్డి, శ్రీనివాసులు, గోవింద సుబ్బయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి గోవింద్ సుబ్బయ్య, జానకి రామ్ రమేష్ నాయుడు, రామసుబ్బయ్య మామళ్ల కృష్ణారెడ్డి పాల్గొన్నారు

# కొత్తపేట పంచాయతీలో కూటమి విస్తృత ప్రచారం

పుల్లంపేట, మేజర్ న్యూస్‌బీ రైల్వే కోడూరు తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో కొత్తపేట పంచాయతీలో తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి అరవ శ్రీధర్ కి గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ముక్కసాయి వికాస్ రెడ్డి వారి సతీమణి ముక్కాశిరీష సుడిగాలి పర్యటన చేసారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆరే సుధాకర్ నాయుడు, రైల్వేకోడూరు ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ నేలపాటి రామచంద్రయ్య నాయుడు, ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్ర శేఖర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ పోలి జగదీశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిన్నం శివయ్య,మాజీ మండల అధ్యక్షులు పోలూరు కృష్ణమనాయుడు, కేసినేని నారాయణ నాయుడు, పద్మాకర్ రెడ్డి, రంగారెడ్డి, చుండు ఈశ్వరయ్య శ్రీకాంత్,మాధవ రాజు, వెంకటరమణ రాజు సుధాకర్



రాజు, మునిరాజు, శివరాజు, శివరామయ్య, చిన్న, సాకే రెడ్డయ్య, శ్రీనివాసరాజు సుబ్రహ్మణ్యం రాజు, సలి పెండ్ల ప్రసాద్ రాజు, జనసేన నాయకులు వెంకటరమణ, మణి, వెంకట రాయుడు, కొండేటి చెంగయ్య, నాగరాజు యాదవ్, కొండంపల్లి మల్లి, తెలుగుదేశం, బిజెపి,జనసేన, కార్యకర్తలు నాయకులు చేశారు.

# హంతకులను అందలమెక్కిస్తుంటే చూస్తూ ఊరుకోవాలా : షర్మిల



బద్వేలు మేజర్ న్యూస్: హంతకులను అందల మెక్కిస్తూ హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్న అధికార పార్టీ నేతల తీరును చూస్తూ ఊరుకోవాలా లేకపోతే న్యాయం జరిగే వరకూ పోరాడాల అంటూ వైయస్ షర్మిల రెడ్డి సూటిగా ప్రశ్నించారు బస్సు యాత్ర లో భాగంగా బుధవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద నిర్వహించిన బహిరంగ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మోసపూరితమైన హామీలతో ప్రజలను మోసగించడమే కాకుండా నిరంకుశంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య పాలనకు తూట్లు పొడుస్తున్న వైఎస్ఆర్సిపిని గద్దె దించవలసిన అవసరం ఉందన్నారు ప్రధానంగా బద్వేలు నియోజకవర్గంలో నడుస్తున్న రాజకీయాలపై ఆమె విమర్శలు సంధించారు.స్థానిక రాజకీయం మొత్తంఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి పేరుమీద నడపబడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సుధా కేవలం రబ్బర్ స్టాంపుగా మిగిలిపోయిందని ఎద్దేవా చేశారు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ప్రతి సంక్రాంతికి జాబ్ కాలండర్ విడుదల చేస్తానని నమ్మబలికి నిరుద్యోగులలో లేనిపోని ఆశలు కల్పించిన జగన్మోహన్ రెడ్డి గడచిన ఐదు సంవత్సరాలుగా మొద్దు నిద్రపోతున్నాడని ఎన్నికలు వచ్చే సమయానికి మెగా డీఎస్సీ అంటూ దగ డీఎస్సీని తీసుకు వచ్చి మరోమారు విద్యార్థుల నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు బ్రతికినంత కాలం మతతత్వ పార్టీలకు వ్యతిరేకంగా నిలిచిన రాజశేఖర్ రెడ్డి ఆశయాల కు భిన్నంగా మోడీ భజన చేస్తూ కేసుల నుంచి గట్టెక్కాలని ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారని ఇందుకోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టడం బాధాకరమన్నారు ప్రతిపక్ష నేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేరుగా బిజెపితో పొత్తుకుదుర్చు కోగా తెరచాటు పొత్తుల తో తానేమి తక్కువ తినలేదని జగన్మోహన్ రెడ్డి బిజెపితో అంట కాగుతున్నాడని పేర్కొన్నారు. ప్రధానంగా బద్వేలు పట్టణంలో భారీ ఎత్తున సాగిన భూకబ్జాలకు అధికార పార్టీ అండదండలు పుష్కలం గా ఉన్నాయని ఇంకా చెప్పాలంటే వైసిపి నాయకులే కబ్జాదారులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదాయం కోసం ఒకప్పుడు ప్రభుత్వం పరోక్షంగా మద్యం వ్యాపారం చేసేదని జగన్మోహన్ రెడ్డి మరో అడుగు ముందుకు వేసి తానే మధ్యాన్ని తయారుచేసి మరి అమ్ముతున్నారని మద్యం వ్యాపారాన్ని నిర్మూలించకపోతే నాకు ఓట్లే వేయొద్దని ఆర్భాటంగా చెప్పిన జగన్ మోహన్ రెడ్డి తన సొంత బ్రాండ్లను ఇష్టం వచ్చిన రీతిగా అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు వైయస్ వివేకానంద రెడ్డి హత్యలో పథక రచన చేసిన వ్యక్తికి ఎంపీ సీటు ఇచ్చి ఆదరించడం న్యాయం అడిగిన చెల్లెళ్లను రోడ్డుపాలు చేయడం జగన్మో హన్ రెడ్డికే చెలుతుందన్నారు. నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్.డి. విజయ జ్యోతి మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన నాటినుండి రాష్ట్ర వ్యాపితంగా ఎస్సీ ఎస్టీల బిసి మైనార్టీలపై దాడులు నిత్య కృత్యం అయ్యాయని బీసీలు మైనార్టీలు తమకు జరిగే అన్యాయాలను సైతం చెప్పుకోలేని అరాచక పాలన నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు పలు కార్పొరేషన్ల పేరుతో అప్పులు తెచ్చి ఆంధ్రప్రదేశ్ ను అప్పులు కుప్పగా మార్చిన జగన్మోహన్ రెడ్డి మోసపూరిత హామీలతో కంటి తుడుపు సంక్షేమ పథకాలతో మరోమారు గద్దెనెక్కి రాష్ట్రాన్ని మరింత అధోగతి పాలు చేయాలని నోటికి వచ్చిన అబద్ధాలు చెబుతున్నాడని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చంద్రశేఖర్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరశేఖర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పగడాల నరసింహులు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూడియం చిన్ని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బండి అనిల్ సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు దళిత కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఇమ్మానియేల్ సిపిఎం సిపిఐ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి



సిద్ధవటం , మేజర్ న్యూస్ సిద్దవటం మండలంలోని మాధవరం 1 గ్రామపంచాయతీ లోని పార్వతిపురం, వెంకటేశ్వరాపురం, రామకృష్ణాపురం, మాధవరం, ఎస్కే నగర్, బంగారు పేట గ్రామాలలో రాజంపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం,రాజంపేట, బిజెపి ఎంపీ అభ్యర్థి, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి లను గెలిపించాలని సుగవాసి జానకిరామ్, సుగవాసి మురళి, జనసేన పార్టీ నాయకులు అతి కారి దినేష్ బిజెపి నాయకులు పోతుకుంట రమేష్ నాయుడు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.కూటమి ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేస్తూ రాజంపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగువాసి బాలసుబ్రమణ్యం కు సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మరియు రాజంపేట బిజెపి పార్లమెంటరీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కి కమలం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి ఇద్దరి అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటికి తిరిగి ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ, రానున్న ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వమేనని వారన్నారు మహిళలు అడుగు అడుగున మంగళ హారతు లు ఇస్తూ పూల వర్షం కురిపించారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్డీఏ కూటమి సభ్యులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలు

పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా జెండా ఎగరవేసిన సిఐటియు అంగన్వాడి నాయకురాలు సలీమా పులివెందుల పట్టణంలోని గఫూర్ డ్రైవింగ్ స్కూల్ నందు నిర్వహించడం జరిగినది. అనంతరం సిఐటియు అంగన్వాడీ నాయకురాలు మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితులలో ఒకవైపు నిత్యవసరాలు ధరలు పెరుగుతుంటే కార్మికుల వేతనాలు పెరగకపోవడంతో కార్మికుల కుటుంబ జీవితం గడవడం చాలా కష్టతరమైందని అన్నారు. ప్రస్తుతం ఇస్తున్న వేతనాలు కార్మికులకు ఏమాత్రం సరిపోనందున వారి కుటుంబ జీవితంలో వినియోగించుకోవాల్సిన దానికంటే తక్కువగా ఆహార ధాన్యాలు ఉపయోగించుకోవడం జరుగుతున్నదని అన్నారు. కార్యక్రమంలో పులివెందుల డివిజన్ కార్యదర్శి గఫూర్, సిఐటియు అంగన్వాడి నాయకురాలు సుధ, పద్మ, కళావతి, రామంజనమ్మ, కిరణ్మయి, రిబికా, శాంతి, స్వరూప, సుజాత, శివమ్మా, పద్మావతి పాల్గొన్నారు.

## శ్రీమంచాలమ్మ జాతర కరపత్రాన్ని విడుదల చేసిన రాముడు



రాయచోటి, మేజర్‌న్యూస్: నారాయణరెడ్డి పల్లెలో వెలిసిన శ్రీ మంచాలమ్మ జాతర కరపత్రాన్ని రాయచోటి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిటీ మెంబర్ సభ్యులు మంచాలమ్మ జాతరకు రావాలని రాంప్రసాద్ రెడ్డిని ఆహ్వానించారు. తప్పకుండా హాజరవుతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నరసారెడ్డి, పొన్నెరాళ్లపల్లె రంగారెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు సహదేవరెడ్డి, గొట్టిండ్ల అం జనేయులు, వడ్డెర సంఘం నాయకులు నాగేశ్వరరావు , జీవానందం, పల్లపు బాలకృష్ణ, దేరంగుల రామాంజులు, కే వి పల్లె రమణ, చల్లారెడ్డయ్య, కడప జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు జి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## షర్మిల గెలుపుకు కృషి చేయండి :వై.ఎస్ సునీత



చెన్నూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీలో ఉన్న వై.ఎస్.షర్మిల గెలుపుకు అందరూ కలిసికట్టుగా అత్యధిక మెజారిటీ వచ్చేందుకు కృషి చేయాలనీ మాజీ మంత్రి దివంగత వై.ఎస్.వివేకానంద రెడ్డి కుమార్తె వై.ఎస్.సునీత అన్నారు. కాంగ్రెస్ పార్టీ కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డిని ఆయన నివాసంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా,నియోజకవర్గ రాజకీయ పరిస్థితుల పై చర్చించారు. జరగబోయే ఎన్నికల్లో ఇండియా కూటమి కమలాపురం నియోజకవర్గ అభ్యర్థి గాలి చంద్ర ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలనీ అభ్యర్థించారు. గురువారం నుండి జిల్లాలో వైఎస్ షర్మిల ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుందని. ప్రచారాలల్లో మీరు కూడా పాల్గొనాలని ఆమె పొట్టిపాటిని కోరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సందాని బాషా పాల్గొన్నారు.

## ఐకమత్యంగా ఉండి అభివృద్ధి బాటలో పయనించాలి

### మున్సిపల్ ఇన్‌చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: కష్టపడి పని చేసే కార్మికులు ఐకమత్యంగా ఉండి అభివృద్ధి బాటలో పయనించాలని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పులివెందుల పట్టణంలోని పాత సంత మార్కెట్‌లో గల ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పట్టణంలోని కార్మిక సంఘాలు ఘనంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఇన్‌చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల ఐక్యతకు గుర్తుగా మేడేని నిర్వహిస్తారని అలాంటి మేడేని పులివెందులలో ఇంత ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని అన్నారు. కార్మిక సంఘాలు ఐక్యతగా ఉంటే కార్మికులకు ఏ చిన్న సమస్య వచ్చినా దానిని వెంటనే పరిష్కరించుకోవచ్చని వారు పేర్కొన్నారు. కార్మిక సంఘాల నాయకులు కార్మికులకు ప్రభుత్వం తరఫున వచ్చేటువంటి ప్రతి పథకం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్మిక సంఘ నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడమే లక్ష్యం : డీఎస్పీ



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు పులివెందుల డీఎస్పీ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం పులివెందుల పట్టణంలోని పూల అంగళ్ళ సర్కిల్ నుండి వెంకటేశ్వర స్వామి గుడి మీదుగా పాత బస్టాండ్ వరకు కేంద్ర, రాష్ట్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వినోద్ కుమార్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలో ఎటువంటి అల్లర్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారని. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించేందుకు ఈరోజు కేంద్ర, రాష్ట్ర సాయుధ బలగాలతో పట్టణంలో పోలీసు కవాతు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ సీఐ శంకర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ సురేష్ రెడ్డి, సీఐ శ్రీనివాస నాయక్, పులివెందుల యస్.ఐ అరుణ్ రెడ్డి, తొండూరు యస్.ఐ లక్ష్మీనారాయణ, వేముల యస్.ఐ ధనుంజయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశంపార్టీకే బ్రాహ్మణుల మద్ధతు

### రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ బ్రాహ్మణుల సంక్షేమం కోసం తమ మేనిఫెస్టోలో హిందూ దేవాలయాల ఆస్తుల పరిరక్షణ కల్పిస్తూ, సాంప్రదాయాల పర్యవేక్షణకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానంతో సహ ప్రతి దేవాలయాల కమిటీలోని ట్రస్ట్ బోర్డులో బ్రాహ్మణులకు సభ్యత్వం కల్పిస్తామని హామీఇచ్చారు. అర్చకులకు వేతనాలు, పలురకాల సంక్షేమాలు తమ మేనిపెస్టోలో ప్రకటించిన తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి కూటమిని గెలిపించుకోవలసిన అవసరముందన్నారు. గతంలో కూడా దేశంలోనే మొట్టమొదటి సారిగా 2014లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుచేసి, బ్రాహ్మణ సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం రు 270 కోట్లరూపాయిల నిధులు మంజూరు చేయడమే కాకుండా బ్రాహ్మణ పేద విద్యార్థుల వికాసానికి గాయిత్రి విద్యాప్రశస్తి పథకం, భారతీ విద్యాపథకం ద్వారా బ్రాహ్మణ విద్యార్థుల సంక్షేమం కోసం పాలిటెక్నిక్ విద్యార్థులకు రు 10000, డిగ్రీ విద్యార్థులకు రు 15000, ఇంజనీరింగ్, మెడిసిన్, పిజి విద్యార్థులకు రు 20000, విదేశీ విద్యాసాయం, బ్రాహ్మణ మహిళల సాధికారత, స్వయం ఉపాధికోసం అరుంధతీ స్వయం సహాయక పథకం, బ్రాహ్మణ పురుషుల సాధికారత, స్వయం ఉపాధికోసం వశిష్ఠ స్వయం సేవాపథకం, ద్రోణాచార్య పథకం, చాణక్య పథకం ద్వారా చిరు వ్యాపారాలు చేసుకునే బ్రాహ్మణులకు ఆర్థిక సహాయం అందజేయడం, కశ్యప పథకం, చరక ఆరోగ్య బీమా పథకం, పేదబ్రాహ్మణ కుటుంబాలలో మరణాలు సంభవించినప్పుడు అంత్యక్రియల కోసం రు. 10,000 అందించే గరుడ అంత్యక్రియల సహాయ పథకం, భార్గవ భాగస్వామ్య పథకం లాంటి సంక్షేమ పథకాలెన్నో ప్రవేశపెట్టి బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషిచేస్తే, ఒక్కఛాన్స్‌తో అధికారంలోకి వచ్చి హిందూ దేవాలయాల విధ్వంసానికి పాల్పడుతూ, అర్చకులపై దాడులకు తెగబడుతూ, హిందూ ధర్మాన్ని నాశనం చేయడానికి కంకణం కట్టుకోవడమే, మన పూర్వీకుల నుండి సంక్రమించిన విలువైన ఆస్తులను, భూములను ఈ దుష్టప్రభుత్వం తీసుకువస్తున్న ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను పూర్తిగా వ్యతిరేకిస్తూ, ఆ చట్టాన్ని రద్దు పరుస్తానన్న చంద్రబాబునాయుడుకి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన కడపజిల్లా ప్రధానకార్యదర్శి తాటిపాటి రామగోపాలశర్మ, ఉపాధ్యక్షులు యమ్మనూరు రామచంద్రశర్మ, సహాయ కార్యదర్శి అబ్బరాజు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు వెల్లాల బాబ్జీ పాల్గొన్నారు.

## వైయస్సార్ బిడ్డను ఆశీర్వదించండి

### కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి షర్మిల రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మండుటెండను సైతం లెక్క చేయక మహిళలు షర్మిలారెడ్డి రాక కోసం ఎదురుచూశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరఫున కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయనున్న నన్ను ఆశీర్వదించాలని ఆమె ప్రజలను అభ్యర్థించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డి ఏమి చేయలేదన్నారు. రాష్ట్రం విడిపోయి దాదాపు పది సంవత్సరాలు అయినప్పటికీ రాజధాని ఎక్కడనేది ఇప్పటివరకు నిర్ణయించలేదన్నారు. చంద్రబాబు, జగన్మోహన్ రెడ్డిలు ఇద్దరు కూడా బిజెపి తొత్తులేనన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమలు లేక యువత ఊరు వదిలి ఇతర రాష్ట్రాలకు వలస పోవడం జరుగుతుందన్నారు. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో నిర్మాణాలు చేపట్టలేదని మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇన్పుట్ సబ్సిడీ ఊసే లేదని, డ్రిప్ ఇరిగేషన్ కు తగిన ప్రాధాన్యత ఈ ప్రభుత్వంలో ఇవ్వలేదన్నారు. బద్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయ జ్యోతి, పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ప్రజలు ఆశీర్వదించి హస్తం గుర్తుపై ఓట్లు వేసి వేయించి గెలిపించాలని ఆమె కోరారు. ఏ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కమలమ్మ, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షు బాషా,సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, మండల కార్యదర్శి భైరవ ప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి పిడుగు మస్తాన్, రవికుమార్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారం సయ్యద్ షా గూడు మస్తాన్ వలి స్వామి

### నేటి నుంచిఉరుసు ఉత్సవాలు ప్రారంభం



జమ్మలమడుగు మేజర్ న్యూస్: జమ్మలమడుగు పట్టణం నడి బొడ్డున కొలువై కుల మతాలకు అతీతంగా భక్తులు కోరిన కోరికలుతీర్చే కొంగు బంగారంగా విరాజిల్లు తున్న హజరత్ సయ్యద్ షా గూడు మస్తాన్ వలీ స్వామి ఉరుసు ఉత్సవాలు మే 1వ తేదీ బుధవారం నుంచిఅట్టహాసంగా ప్రారంభం అవుతున్నట్లు దర్గా కమిటీ అధ్యక్షులు కౌన్సిలర్ ముల్లా జానీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం నిశాన్, గురువారం స్వామి వారికిగంధోత్సవం, శుక్రవారం ఉరుసు మహోత్సవం, శనివారం జియారత్ కార్యక్రమంతో స్వామివారి ఉరుసు ఉత్సవాలు పూర్తి అవుతాయని ఆయన తెలిపారు. జమ్మలమడుగులో వైభవోపేతంగా నిర్వహించే గూడు మస్తాన్వలి స్వామి ఉరుసు ఉత్సవాలకు జమ్మలమడుగు పట్టణం, చుట్టుపక్కల ప్రాంతాలే కాకుండా ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు వచ్చి స్వామివారికి ప్రత్యేక ప్రార్థనలు చేసి మొక్కు బడులు చెల్లించుకుని తమ కోరికలు తీర్చుకుంటారని ఆయన తెలిపారు. కావున ఈ ఉరుసు ఉత్సవాలలో కుల మతాలకతీతంగా వేలాదిగా వచ్చి భక్తుల స్వామిని దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. అలాగే ఈ ఉరుసు ఉత్సవాలలో పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారని, ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలు జరగకుండా గట్టి నిఘాతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారని తెలి పారు. భక్తులు, ప్రజలు శాంతి యుతంగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

### పాస్ పోర్ట్ పోయినది

షేక్ ఫౌజియా W/o. షేక్ నిజాముద్దీన్ R.No. 30/28 అలీమాబాద్ వీధి, రాయచోటి మండలం, అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్. పాస్‌పోర్ట్ నెంబర్ S7089507. షేక్ ఫౌజియా అనే పేరుగల పాస్ పోర్ట్ రాయచోటి బస్టాండ్ నందు కడపకు పోవుటకు ఉండగా నా పాస్ పోర్ట్ రాయచోటి బస్టాండులో పోయినది. కావున ఎవరికి అయినా దొరికినచో కింది నెంబర్‌కు తెలియజేయగలరు. సెల్ నెం.7093184758.

## యానిమేటర్లతో వైఎస్ఆర్సిపి రహస్య సమావేశం...!



బద్వేలు మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికలలో యాని మేటర్లుగా వ్యవహరించనున్న పలువురు వ్యక్తులతో వైయ స్సార్సిపి ఆధ్వర్యంలో రాచ పూడి నాగభూషణం కళాశా లలో బుధవారం నిర్వహిస్తున్న సమావేశాన్ని టిడిపి నాయకులు కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఇది కేవలం అవగాహన సమావేశం మాత్రమే నని వైయస్సార్సీపీ నేతలు నచ్చచెప్పేందుకు ప్రయత్నించగా నిబంధనలకు విరుద్ధంగా వైయస్సార్సీపీకి అనుకూలంగా యానిమేటర్లను ప్రలోభ పెట్టడమే ఈ సమావేశ లక్ష్యం అని ఆరోపిస్తూ టిడిపి నాయకులు తీవ్ర అభ్యంతరం వ్య క్తం చేయడమే కాకుండా సమావేశ నిర్వహణను గట్టిగా అడ్డుకున్నారు దీంతో వైసిపి నాయకులు యానిమేటర్లు ఒక్కొక్కరుగా సమావేశ స్థలం నుంచి బయటకు వెళ్లిపోయారు కరోనాను బూచిగా చూపిస్తూ అవసరం లేకపోయినా మాస్కులు ధరించి (ముసుగులో ) తమ ఉనికిని తెలియకుండా యానిమేటర్లు వ్యవహరించడం చూస్తే ఇది కేవలం వైయస్సార్సీపీకి అనుకూలంగా నిర్వహి స్తున్న సమావేశమేనని చెప్పకనే చెప్పినట్లు అయింది అయితే సకాలంలో అడ్డు కున్న టిడిపి శ్రేణులు ఈ సభను నిర్వహించకుండా అడ్డుకున్నారు. ఈ సం దర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ అడుగడుగునా ఎన్నికల నిబం ధనలకు నీళ్లు వదులుతున్న వైసిపి నేతలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తా మని ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా రాజకీయ పార్టీల సభలలో పాల్గొంటే సం బంధిత వ్యక్తులపై చర్యలు తీసుకునేలా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

## చంద్రబాబు బహిరంగ సభను జయప్రదం చేయండి

మొదటిపేజీ తరువాయి

ప్రజా మ్యానిఫెస్టోపై వివరించారు. అదేవిధంగా రేపు జరగబోవు ప్రజాగళం మీటింగ్ కు ఏ రోడ్లు కూడలివద్ద జరుగునని టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు. ప్రజలు పెద్ద ఎత్తునహాజరై విజయవంతం చేయాలన్నారు. సంక్షేమ పాలనకు ఓటు వేయాలని టిడిపి, జనసేన,బిజెపి పార్టీల ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు గెలిపించాలని కోరారు. ఎన్డీఏకూటమితోనే అద్భుతమైన మేనిఫెస్టో రూపొందించారని ఆయన ఆనందంవ్యక్తం చేశారు. ఈ మేనిఫెస్టో ప్రకారమైతే ప్రతి ఒక్క పేద ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలతో పాటు సంక్షేమ కార్యక్రమాలుఅమలవుతాయన్నారు. అర్హత కలిగిన ప్రతి మహిళకు 3 ఉచిత సిలిండర్లు,ఆర్టీసిలో ఉచిత ప్రయాణము, కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు చదువుతూ ఉంటే వారికి ఏడాదికి రూ.15 వేలు, అలాగే మహిళలకు రూ.1500లు, రైతులకు రూ.20 వేలు, నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేలు భృతి, ఈ విధంగా సంక్షేమ పథకాలు అన్నీ కూడా అమలు చేస్తామని తెలిపారు కడపలో తాగునీటి కోసం ప్రజలు తల్లడిల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాన్ని అట్టడుగు దిగజార్చిన వ్యక్తి ఎవరంటే అటువంటి ఘనుడు కేవలం వైయస్ జగన్మోహన్ రెడ్డేనన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం సీనియర్ నాయకుడు హిందూ పురం ఎంపీ నిమ్మల కృష్ణప్ప కూడా హాజరై మాట్లాడారు రాష్ట్రంలో ఎక్కడ చంద్రబా బు నాయుడు బహిరంగ చంద్రబాబు నాయుడుకు .ణ్ణి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని సంతోషాన్ని వెలిబు చ్చారు. కార్యక్రమంలో ఒంటరి, బలిజ కాపు నేతలు పాల్గొని వారు మ్యానిఫెస్టో గురించి వారికి రావాల్సిన రిజర్వేషన్ల గురించి మాట్లాడుతూ రేపటిఎన్నికల్లో మాధవి రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డితో పాటుకడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి రెడ్డి, దుర్గాప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, హిందూపురంఎంపీ నిమ్మల కృష్ణప్ప, జిల్లా ఉపాధ్యక్షులు కత్తి రవీంద్రకడప నగర కోశాధికారి వెంకట రమణయ్య, జనసేన నాయకులు తుంగరమణయ్య, కాపు సంఘ నాయకులు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి, ఏసుదాసు, కాపు జేపీసీ కన్వీనర్ ఆరేటి ప్రకాష్, పాత పూల రామ్మూర్తి,రాయలసీమ బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండి బాబు, చలపతిల్ల జగదీష్, వేముల నీల తుంగ రమణయ్య, గాజుల నగర బలిజ సంఘం-అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, రెడ్డిపల్లి మహేష్ బాబు, కాపు సేన అధ్యక్షులు-జివి రమణ పెద్ద ఎత్తున టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పులివెందులలో కాంగ్రెస్ గెలుపు తథ్యం

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల నియోజ కవర్గంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఓడిపోవడం, కాంగ్రెస్ గెలవడం తథ్యమని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నా రు. బుధవారం వేంపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని చింతలమడుగుపల్లి, వేంపల్లెలోని పలు ప్రాంతాల్లో డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, మాజీ మంత్రి వివే కానంద రెడ్డి అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ధృవకుమార్ రెడ్డి విస్తృత స్థాయి లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ తన సొంత నియోజకవర్గ ప్రజలకు దూరమయ్యారన్నారు. తాడేపల్లి ప్యాలెస్ లో నియోజకవర్గ ప్రజలకు దర్శనం లభించలేదని విమర్శించారు. నియోజకవర్గానికి ఏడాది 2, 3 సార్లు వస్తాడు.. అది కూడా 3 వేల మంది పోలీసుల పహారాలో బ్యారికేడ్ల మధ్య పరదాల చాటున పర్యటిస్తారన్నారు. అందువల్ల జగన్ ప్రజలకు దూరమయ్యారన్నారు. డ్రిప్ ఇరిగేషన్ మూలన పడినందున నియోజకవర్గంలో రైతులు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. పేదల ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగుతోందన్నారు. నియోజకవర్గంలో రహ దారులు యమలోకానికి దారులుగా తయారైన్నట్లు తులసిరెడ్డి ధ్వజమెత్తారు. వేంపల్లె పట్టణంలో రోడ్ల విస్తరణ పేరిట ఇళ్లు కూలగొట్టి, రోడ్లు-డ్రైనేజీలు త్రవ్వి అలానే వదిలిపెట్టారని తెలిపారు. అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందని, మద్యం ఏరులై పారుతుందని, జూదం విచ్చలవిడిగా, బెట్టింగ్ లు స్వైర విహారం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారణాల వల్ల నియోజకవర్గంలో జగన్ ఓడిపోవడం తథ్యమన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన వ్యవసాయ రుణాలు మాఫీ, మహాలక్ష్మి పథకాలతో ప్రజల నుండి విశేష స్పం దన లభిస్తోందన్నారు. కాంగ్రెస్ గెలుపు తథ్యమని తులసిరెడ్డి అన్నారు.

## సంక్షేమ పథకాలే వైఎస్సార్సీపి గెలుపుకు దోహదపడతాయి

### బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి



గోపవరం మేజర్‌న్యూస్: బద్వేలు నియోజకవర్గం పరిధిలో గోపవరం మండలం. కొత్తరేకులు కుంట, నీరుద్రపల్లె విస్తృత ప్రచారం నిర్వహించారు ముందుగా పుష్పగుచ్ఛలను శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు గడపగడపకు వెళ్లి ఐదేళ్ల కాలంలో వైయస్సార్ సిపి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు అలాగే ప్రస్తుత మేనిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ జోరుగా ప్రచారాన్ని కొనసాగించారు ఇంటింటా ప్రచా రంలో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా,చిరునవ్వుతో పలకరిస్తూ బద్వేలు అసెంబ్లీ అభ్యర్థి దాసరి సుధమ్మకి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డిలకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని కోరారు.ప్రతి ఒక్కరూ వైయస్సార్ సీపీకే ఓటు వేస్తామని చెప్పడంతో వారు చిరునవ్వుతో ముందుకుసాగారు. వికలాంగులు,వృద్ధులు, చేతివృత్తులు చేసుకునేవారు అనారోగ్యంతో మంచంలో ఉన్న వారిని కూడా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండండి. మళ్లీ మన జగనన్న ప్రభుత్వం వస్తుందని వారికి భరోసా కల్పిస్తూ ప్రచారాన్ని ముందుకు సాగించారు గ్రామంలో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసు కురావాలని కోరారు.మళ్లీ సంక్షేమ పథకాలు అభివృద్ధి కొనసాగాలంటే మళ్ళీ జగనన్ననే ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, కొండారెడ్డి, రెడ్డి పల్లె గోవిందరెడ్డి, వేణు గోపాల్ రెడ్డి,పిన్నిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,పోతుల రామకృష్ణారెడ్డి, పల్లెంర విక్రమార్ రెడ్డి, పుల్లయ్య సుబ్బారెడ్డి, కలువాయి రమణారెడ్డి ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జగన్ పై నిందలు సరైంది కాదు

### జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి మస్తాన్ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై నిందలు వేయడం సరైంది కాదని జిల్లా వైఎస్ఆర్ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి మస్తాన్ రెడ్డి అన్నారు. బుధ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ల్యాండ్ టైట్లింగ్ చట్టం కేంద్ర ప్రభుత్వం అమలు చేసే చట్టమని తెలిపారు. అయితే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజల్లోకి భయాందోళ న సృష్టించే పన్నాగమన్నారు. ఈ చట్టం రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సం బంధం లేదన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబుకు ఈ విషయం తెలిసినప్పటికీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఒకవేళ ఈ చట్టం గురించి అవగాహన ఉంటే కేంద్రంలోని బిజెపితో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు, ప్రధాని మోడీని ఎందుకు నిలదీయ లేదో? చెప్పాలన్నారు. సిఎం జగన్ కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక చంద్రబాబు జీర్ణించుకోక పోతున్నట్లు తెలిపారు. ఎన్ని కుట్రలు పన్నినా వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం ఖాయమని వెల్లడించారు.

## ప్రజలకు మేలు జరగాలంటే జగన్‌మోహన్ రెడ్డి సీఎం కావాలి

### మున్సిపల్ ఇన్‌చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డిని, కడప ఎంపీగా పోటీ చేస్తున్న వైయస్ అవినాష్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పులివెందుల పురపాలక మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం పులివెందుల పట్టణంలోని భాకరాపురం, విజయ హోమ్స్ తదితర ప్రాంతాలలో వైకాపా అభ్యర్థుల తర పున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసు కుందామని ఓటర్లకు పిలుపునిచ్చారు. ప్రజలకు మేలు జరగాలంటే జగన్ సీఎం కావాలన్నారు. 2014 తరహాలో మరోసారి కూటమి కట్టి మళ్లీ మోసగిం చేందుకు చంద్రబాబు నాయుడు తయారయ్యారని ఆయన ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 58 నెలలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథ కాలను చూసి చంద్రబాబుకు పిచ్చి ముదిరిందని ఆయన ఆరోపించారు, టీడీపీ పాలనలో నువ్వు చేసిన మంచి పని ఏమిటి అని అడిగితే సమాధానం చెప్పని స్థితిలో బాబు లేరని అన్నారు. అనంతరం ఆయన ఇంటింటికీ తిరు గుతూ వైకాపా అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కోఆప్షన్ మెంబర్ చం ద్రమౌళి, వైకాపా నాయకులు కడియాల లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

## జయచంద్ర రెడ్డికి బ్రహ్మరథం పట్టిన టిడిపి శ్రేణులు

మొదటిపేజీ తరువాయి

ఇందుకు ఆయనకు రుణపడి ఉంటానని తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ప్రతి సమస్యను పరిష్కరించి తంబళ్లపల్లెను ఆదర్శవంతంగా నిలుపుతానని ఇందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా అవసరమని అసెంబ్లీకి నన్ను పార్లమెంటుకు కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తంబళ్లపల్లె నియోజకవర్గ జనసేన ఇన్చార్జి పోతుల సాయినాథ్, నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, బేరి శ్రీనివాసులు, మహిళా నాయకురాలు సిద్ధమ్మ, హరి, సుధాకర్ రెడ్డి,వెంకటరెడ్డి, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్‌లో జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ విస్తృత ప్రచారం



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు మండలంలోని అంబేద్కర్ నగర్ లో తిప్పన రాజశేఖర్, వేణుగోపాల్, రమేష్ ల ఆధ్వర్యంలో జనసేన అభ్యర్థి ఆరవ శ్రీధర్ విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థికి సంబంధించిన బందు వర్గం ఎక్కువ ఉండడంతో ఆరవ శ్రీధర్ ముమ్మరంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఒక్క అవకాశం ఇస్తే అంబేద్కర్ నగర్ కు పూర్తి వసతులు కల్పిస్తానని అన్నారు. అదేవిధంగా తనకు మద్దతు తెలిపిన అంబేద్కర్ నగర్ గ్రామస్తులకు నిత్యం రుణపడి ఉంటానని అన్నారు. అనంతరం తిప్పన రాజశేఖర్ ఆధ్వర్యంలో అభ్యర్థిని పూలమాలలతో నూ. శాలవలతోను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టిడిపి నాయకులు మలిశెట్టి మురళీధర్ గౌడ్, మాజీ సర్పంచ్ తిప్పన కృష్ణయ్య, చంద్ర నార్జాల హేమరాజ్, మైనార్టీ నాయకులు, అరవింద్, వరికుట్టి నాగరాజ్, భాష, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చెంతకు ప్రజా నేత నిస్సార్ అహమ్మద్



రామసముద్రం మేజర్‌న్యూస్: రామసముద్రం మండలం అరికెల పంచాయతీలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్, డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి ,నరేష్ కుమార్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన వైసిపి నాయకులు, ప్రజలు, స్వచ్ఛందంగా ఇళ్ల నుండి వచ్చి మద్దతు తెలిపిన ప్రజలు అరికెల పంచాయతీలో ప్రధాన సమస్యలైన రోడ్లు, డ్రైనేజి లను నిర్మిస్తానని నిస్సార్ అహమ్మద్ ఎమ్మెల్యేగా మరో ఒక్క అవకాశం కల్పిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపుతానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామసముద్రం మండల ఎంపీపీ కుసుమకుమారి, జడ్పిటిసిసిహెచ్ రామచంద్రారెడ్డి, అరికెల జయరామిరెడ్డి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, మండల కన్వీనర్ నందకిషోర్ రెడ్డి, సిహెచ్ ప్రకాష్, ఎంపీటీసీ రమణారెడ్డి, రామసముద్రం సచివాలయం కన్వీనర్ భాస్కర్, బుడ్డా రెడ్డి, శేషాద్రి, మెకానిక్ వెంకటేష్, జిబి బాషా, సర్పంచులు ఎంపీటీసీలు ,నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసీపీలో చేరిన పత్తి వ్యాపారస్తులు గోనా సుబ్బారెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి సమక్షంలో బుధవారం తెలుగుదేశం పార్టీ నుండి 2 వ వార్డు కు సంబంధించి తెలుగుదేశం పార్టీ నాయకులు, పత్తి వ్యాపారస్తులు గోనా సుబ్బా రెడ్డి, పోరెడ్డి భాస్కర్ రెడ్డి వారి అనుచరులు దాదాపు 20 కుటుంబాలతో కలిసి వైసీపి తీర్థం పుచ్చుకొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన వారందరికీ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ గెలుపుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వుండేల (సేట్)గురివి రెడ్డి, 2 వ వార్డు కౌన్సిలర్ ద్వార్షల భారతి, హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ ద్వా ర్షల భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మళ్లీ అధికారంలోకి వైకాపా పార్టీ

## సీఎం సతీమణి వైయస్ భారతి



సింహాద్రిపురం. మేజర్ న్యూస్: 2024 మే 13న జరనున్న సార్వత్రిక ఎన్నికలలో మళ్లీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి రానున్నారని ఆయన సతీమణి వైయస్ భారతి రెడ్డి అన్నారు. బుధవారం సింహాద్రిపురం మండలంలోని రావుల కొలను గ్రామంలో, వైయస్ భారతి తో పాటు, కడప ఎంపీ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డి సోదరి శ్వేత, సింహాద్రిపురం మండల వైకాపా ఇంచార్జ్ వైయస్ అవినాష్ రెడ్డి బావమరిది గండ్లూరి వీర శివారెడ్డి, సింహాద్రిపురం మండలం వైకాపా నాయకుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మే 13న జరగనున్న ఎన్నికలలో వైకాపా పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీగా వైయస్ అవినాష్ రెడ్డి లు పోటీ చేస్తున్నారని వారిని అఖండ మెజారిటీతో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలలో మళ్లీ వైకాపా పార్టీ అధికారంలోకి రాబోతోందని ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టనున్నారని, ఎవరు కూడా అధైర్య పడవద్దని భారతి స్పష్టం చేశారు. అంతకు మునుపు వైయస్ భారతి గ్రామంలోకి అడుగుపెట్టగానే మహిళలు అడుగడుగున నీరాజనాలు పలికారు. గ్రామస్తులందరూ బాణాసంచా కాలుస్తూ సాదరంగా గ్రామంలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలతో వైయస్ భారతి మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, అభిమానులు, వైకాపా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనకరం ఎన్డీయే కూటమి మేనిఫెస్టో

## ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనకరం ఎన్డీయే కూటమి మేనిఫెస్టో అని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని 29వవార్డు బంగారయ్యకొట్టాలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలకు నెలకు 1500, తల్లికి వందనం పేరుతో బడికి పంపే పిల్లలకు సంవత్సరానికి 15,000, సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు పెట్టుబడి సహాయం, నిరుద్యోగ భృతి నెలకు 3000, ఉద్యోగ కల్పన అందించడమే కాకుండా పేద ప్రజలకు ఉపయోగకరంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఎన్డీయే ఉమ్మడి మెనిఫెస్టోను చూసి వైకాపా ప్రభుత్వానికి ముచ్చెమటలు పడుతున్నాయని వైసిపి ఓటమిని ఇప్పటికే అంగించిందని పేర్కొన్నారు. ప్రజలు టిడిపి అభ్యర్థులను సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ లుగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ వద్దిబాలుడు సీతారామిరెడ్డి మాజీ సర్పంచ్ మార్తల లక్ష్మిరెడ్డి నాయకులు నల్లబోతుల నాగరాజు జనసేన నాయకులు జిలాన్, బిజేపి రాఘవేంద్ర, స్థానిక నాయకులు జింకా రామకృష్ణ వులశాల సురేష్ ఉమ్మడిశెట్టి శంకర్ వాసి రవీంద్రబాబు లీలా వెంకటరమణ నాగేశ్వరరావు సురేంద్ర పట్టుపోగుల మధుసూదన్ ఉమ్మడిశెట్టి కుమార్ చంద్రపట్టణ మహిళా అధ్యక్షురాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలి

## వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని కొత్తపేట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసీపీ అందించిన మేనిఫెస్టోలో దాదాపు 90 శాతం అమలు చేశామని వివరించారు. హామీలు నెరవేర్చిన వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని పిలుపునిచ్చారు. కావున ప్రజలు సంక్షేమం, అభివృద్ధి అందించిన వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించి, ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను, ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, అధికార ప్రతినిధి లక్కిరెడ్డి పవన్ రెడ్డి, వైసీపీ నాయకులు బండి విజయభాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్డీఏ గెలుపుకు ఎమ్మార్పీఎస్ విస్తృత ప్రచారం



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలోని ములకలచెరువు, పిటిఎం, బి.కొత్తకోట,తంబళ్లపల్లి మండలాలలోని ఎస్సీ కాలనీలలో ప్రచారం నిర్వహిస్తూ,త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో తంబళ్లపల్లి నియోజకవర్గం నుండి తెలుగుదేశం, బిజెపి జనసేన పార్టీల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి సైకిల్ గుర్తుపై ఓట్ల గెలిపించాలని, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి గెలుపు కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల లో భాగంగా అన్ని గ్రామాలలోని దళితవాడలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు విస్తృత ప్రచారాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా అదేవిధంగా రాజంపేట బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థిగా నిలబడిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పువ్వు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మాదిగ పల్లెల్లో గత తెలుగుదేశం ప్రభుత్వం దళితులకు ప్రవేశపెట్టిన పథకాలతో దళితులకు జరిగిన న్యాయం గురించి, అభివృద్ధి గురించి తెలియజేస్తూ, ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గతంలో దళితులకు ఉన్న పథకాలను రద్దుచేసి అన్యాయం చేసిన విషయాల గురించి దళితులకు పూర్తిస్థాయిలో వివరిస్తూ దళితులను చైతన్యపరిచారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, కేంద్రంలో బిజెపి పార్టీ లు అధికారంలోకి రావడం వల్ల ఎస్సీ వర్గీకరణ జరుగుతుందని, అదేవిధంగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని వివరించారు. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చందాలంటే, దళితుల జీవితాలు బాగుపడాలంటే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న జగన్మోహన్ రెడ్డి వైకాపా పార్టీని గద్దె దింపాలని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో తంబళ్లపల్లి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ప్రతాప్ కుమార్, ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి తిరుపాల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ పిటిఎం మండలం ఇన్చార్జి రవి, తంబళ్లపల్లి మండలం ఇన్చార్జి మల్లికార్జున, పెద్దమండెం మండలం ఇన్చార్జి వెంకటప్ప, కురబలకోట మండలం ఇన్చార్జి తెట్టు కుమార్, బీ కొత్తకోట మండలం ఇన్చార్జి చౌడప్ప, ఎమ్మార్పీఎస్ నాయకులు విజయ్ కుమార్,నరసింహులు, అంగడిల్లు రమణ, పులికల్లు చంద్ర, సదుం వెంకటప్ప, పిటిఎం చంద్ర, బొజ్జప్ప, గంగాద్రి, మారప్ప, కృష్ణప్ప, గట్టు రమణ, దేవుల చెరువు పంచాయతీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మికులారా ఏకంకండి.. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం

## సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు



బద్వేలు మేజర్ న్యూస్: బుధవారం బద్వేల్ పట్టణంలో మున్సిపల్ ఆఫీసు విద్యుత్ కరెంటు ఆఫీసు వద్ద అంగన్ వాడి గాండ్ల వీధి సెంటర్,హమాలీ4రోడ్డు సెంటర్ సీఐటీయూ ఆఫీస్ ఆటో పోస్టాఫీసు యూనియన్ ఆధ్వర్యం లో 138వ మేడే'జెండాలు ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు గారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం ప్రతిన బూని నినదించే రోజు మేడే ప్రస్తుతం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ బడా పెట్టుబడిదారులకు సంపదనంతా దోచి పెడుతున్నాయి పాలకవర్గాలు ప్రభుత్వ రంగం నిర్వీర్యం చేయబడుతోంది. ప్రపంచవ్య,నిరుద్యోగం,పేదరికం,దారిద్య్రం తాండవిస్తున్నాయి ప్రత్యేకించి మన భారతదేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు కారు చౌకగా కార్పోరేట్ సంస్థలకు తాకట్టు పెట్టబడుతున్నాయి. ప్రజాస్వామ్య హక్కులు ఖూనీ,చేయబడుతున్నాయి ప్రశ్నించిన వారిని దేశద్రోహులుగా ముద్ర వేసి జైల్ల లో కుక్కుతున్నారు. మహిళలు,దళితులు మైనార్టీలపై విచ్చలవిడిగా దాడులు పెరుగుతున్నాయి రోజురోజుకీ ప్రజల కొనుగోలు శక్తి పడిపోతున్నది నిత్యవసర సరకుల ధరలు అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్నాయి దేశంలో ఆకలి బాధలు పెరుగుతున్నాయి మరోవైపు ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతున్నారు లక్షల కోట్లకు అధిపతులుగా మారుతున్నారు గత 2023 మార్చి బడ్జెట్ సందర్భంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సంపన్నులు పై వేసిన పన్నును 30 నుండి 22 శాతానికి తగ్గించింది బడా పెట్టుబడిదారులకు పన్నుల్లో రాయితీలు ఇవ్వడమే కాకుండా, వారు బ్యాంకులకు ఎగ్గొట్టిన అప్పులను లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేసి వారిని కాపాడుతున్నది. రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలైన 10 సంవత్సరాల ప్రత్యేక హెూదా, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ, రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం ప్రాజెక్టుకు నిధులు వంటి హామీలను ప్రభుత్వం అటకెక్కించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కోట్లాదిమంది పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అయినా ఉక్కు ఫ్యాక్టరీని తెగ నమ్మేందుకు లేదా నిర్లక్ష్యంగా మూసివేసేందుకు కుట్రలు పన్నుతోంది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నాయకత్వాన రచించబడిన మతసామరస్యం,లౌకిక విధానం,దళితులు గిరిజనులు మరియు బలహీన వర్గాలకు రిజర్వేషన్ల ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి సమాజ అభ్యున్నతికి దోహదపడుతున్న భారత రాజ్యాంగాన్ని కూకటి వేళ్ళతో పెకలించి వేస్తామని,బహిరంగంగా నాయకులు ప్రకటిస్తున్నారు.కార్మికవర్గం ఐక్యంగా తిప్పికొట్టాలి ప్రస్తుతం భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న మతోన్మాదుల ఉచ్చు నుండి భారతదేశాన్ని కాపాడుకోవాలి ప్రభుత్వ రంగ సంస్థ లను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది.కార్మిక వర్గ దినోత్సవం మేడే సందర్భంగా కార్మిక వర్గం ప్రతిన బూనాలని, పిలుపునిచ్చారు.సమావేశం లో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుఎం.చిన్ని మున్సిపల్ నాయకులు శివకుమార్ హరిశ్యామ్ యు నాయకులు పిసి కొండయ్య హుస్సేన్, రఫీ అంగన్వాడి నాయకురాలు సుభాషిణి హుసేనమ్మ,విజయమ్మ సుజాత హమాలీ నాయకులు ఒబయ్య, జయరాములు, తిరుపతయ్య, బిల్డింగ్ నాయకులు రాజగోపాల్ బాలస్వామి సీఐటీయూ నాయకులు నాగార్జున అంజి, బొడ్డురవి శ్రామిక మహిళానాయకురాలు అనంతమ్మ మోక్షమ్మ,మస్తాన్ బి, బాలమ్మ,కమల్ బి,కైరున్ బి,వృత్తిదారుల. నాయకులు సుబ్బరాయుడు సుబ్బ కృష్ణ చెప్పలి సుబ్బరాయుడు ఆటో యూనియన్ నాయకులు నాయబ్ రసూల్ సాల్మన్ మున్న సుందరయ్య కాలనీలో ఎనిమిది జెండాలు జ్యోతిబసు నగర్ లో ఐలమ్మ కాలనీలో మూడు వందలాదిమంది కార్మికులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 138వ మే డే వేడుకలు



బి. కొత్తకోట, మేజర్న్యూస్ : ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా 138వ మే డే ను బుధవారం బి.కొత్తకోట పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పీటీఎం రోడ్డులోని జెండా దిమ్మె వద్ద సీనియర్ నాయకులు ఎస్.బషీర్ ఖాన్, ఇండియా కూటమి తంబళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.ఎన్. చంద్రశేఖర్ రెడ్డి ఎర్రజెండాను ఎగురవేశారు. బి. కొత్తకోట దిగువ బస్టాండులో వేణుగోపాల్ రెడ్డి, సలీం భాష, ఏఐటీయూసీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా మే డే అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ మే డే చరిత్రను వివరించి, మే డే త్యాగధనుల స్ఫూర్తితో తమ హక్కుల సాధన కోసం, కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై సమరశీల పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలో ప్రధాన రహదారుల గుండా బాణసంచా కాల్చి, బళ్లారి డ్రమ్స్ వాయిద్యాలతో కార్మిక ప్రదర్శన నిర్వహించారు. ప్రపంచ కార్మికులారా! ఏకం కండని,కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి యస్.మనోహర్ రెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్ష,కార్యదర్శులు ఎస్. తంబయ్యశెట్టి, జి.రఘునాథ్, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల నాయకులు హెచ్.షమీవుల్లా, ఎం.అష్రఫ్అలీ, జీ.నారాయణస్వామి, రామాంజులు, ఎం.గంగులప్ప, బి.వెంకటరెడ్డి,కే.రమేష్ రెడ్డి, దుమ్ము. బాబు, కే.బాలకృష్ణ, అలివేలమ్మ, పి.మంజునాథ్, పి.నారాయణస్వామి, వల్లిబేగ్, హబీబ్, సోమశేఖర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కే.కే.పల్లి.కృష్ణారెడ్డి, ఎస్.పీ.ఖాదర్ బాషా, అధిక సంఖ్యలో కార్మికులు, పాల్గొన్నారు.

# నన్ను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి

## జెబీఎన్పి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి రవిశంకర్



కడప అర్బన్ మేజర్న్యూస్: జై భారత్ నేషనల్ పార్టీ (జెబీఎన్ పి) అభ్యర్థిగా పులివెందుల అసెంబ్లీకి పోటీ చేస్తున్నానని తనను గెలిపిస్తే నియోజకవర్ అభివృద్ధికి కృషి చేస్తానని దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు విద్యావంతులు, మహిళలు, నిరుద్యోగులు రైతులు, అందరూ కలిసి బ్యాటరీ టార్చ్ లైట్ గుర్తు పై ఓట్లు వేసి తనను ఎమ్మెల్యే గా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

# ప్రభుత్వబడులలోనే నాణ్యమైన విద్య



కలసపాడు మేజర్ న్యూస్ :ప్రభుత్వ పాఠశాలలలో మాత్రమే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి, ఎంఇవోలు పి.ఎం.ప్రేమసాగర్, ఎస్.మస్తాన్ వలిలు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల యందు చదువుతూ పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఎస్టీయు మండల శాఖ ఆధ్వర్యంలో కలసపాడు మండల విద్యాశాఖాధికారి కార్యాలయం నందు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల యందు ప్రభుత్వం చేపడుతున్న పలు రకాల కార్యక్రమాల కారణంగా బలోపేతం దిశగా ముందుకు సాగుతున్నాయన్నారు. ఈ సంధర్భంగా 562 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన,జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు టి.లక్ష్మీ వైష్ణవి, ఎస్.సానియా, ద్వితీయ స్థానంలో జడ్పీహెచ్ ఎస్,ఇ.రామాపురంకు చెందిన ఎస్.మొబీనా 561మార్కులు, తృతీయ స్థానంలో పి.భావనాశ్రీ,తరువాత స్థానంలో కెజిబివికి చెందిన వి.లక్ష్మీ లను బహుమతులతో అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి.జె.పి.కవిత, ఎస్టీ యు రాష్ట్రకౌన్సిలర్లు యు.సుబ్రమణ్యం, ఓ.చంద్రహాసరెడ్డి, జిల్లా అసోషియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్వీ సత్య నారాయణ, మండలశాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సి.వెంకటరెడ్డి, బి.ఎన్.వి.ప్రసాద్, జిల్లా కమిటీ కన్వీనర్ కె.వి.సత్యనారాయణ, మండల కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మైనార్టీల ద్రోహి చంద్రబాబు

## దూదేకుల చైర్మన్ ఓ.రసూల్



కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్: దూదేకుల భవన్ లో విలేకర్లతో మాట్లాడుతున్నా నూర్ బాష్ దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ ఓ రసూల్ యస్సి ఎస్టీ బీసీ మైనారిటీ లకు రాజ్యధికారం కల్పించిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి బీసీ లలో 56 కులాలకు కార్పొరేషన్లు కు 56 చైర్మలను 672 డైరెక్టర్లను ఏర్పాటు చేసిన బీసీ ల పక్షపాతీ జగన్నన్న రాజ్యసభ లో బీసీలకు ఎక్కువ స్థానాలు కల్పించి రాష్ట్ర కేబినెట్ లో 5 మందికి ఉప ముఖ్య మంత్రులను చేసిన ఘనత జగనన్నది యస్సి ఎస్టీ బీసీ మైనారిటీలకు అత్యధికంగా మంత్రి పదవులు ఇచ్చిన నాయకుడు జగనే అన్నారు అదే చంద్రబాబు ప్రభుత్వం లో బీసీలను ఓటు బ్యాంకు గా వాడుకొని కత్తి సుత్తి కత్తర ఇచ్చి చేతులు దులుపుకున్నాడు దుయ్యబట్టారు బాబు బీసీలు జడ్జిలు గా పనికిరారని మూర?ంగా మాట్లాడిన విషయాన్ని ఎవరూ మరచి పోలేదని గుర్తు చేశారు చంద్రబాబు హయాంలో మైనారిటీ మంత్రి శాఖ ను ఓసీ అయిన పల్లె రఘుబాధ రెడ్డి కి అప్పగించి మైనారిటీలను అవమానించిన బాబు కు గురించి మాట్లాడే అర్హత లేదన్నారు బీసీలైన నాయిబ్రాహ్మణ తోకలు కత్తియిస్తానని బెదించిన దుర్మార్గుడు చంద్రబాబని విరుచుకుపడ్డారు ఎవరైనా యస్సి లు గా పుట్టాలని కోరుకుంటున్నారా అని హేళన చేసిన కులాహంకారి చంద్రబాబని అందుకే ఇలాంటి నాయకునికి బుద్ధి చెప్పాలంటే ఓటు అనే ఆయుధం తో రాష్టం నుండి తరిమికట్టాలని పిలుపునిచ్చారు యస్సి ఎస్టీ బీసీ మైనారిటీలు వైస్ జగన్ కు అండగా నిలిచి సీఎం గా మరోసారి చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకేసుల బాదుల్లా జిల్లా అధ్యక్షులు పగిదాల పెద్దన్న నాగూరు కుళాయిప్ప మహబూబ్ బాషా వక్స్ బోర్డు డైరెక్టర్ అబ్దుల్ సుభాన్ అబ్దుల్లా మహిళా అధ్యక్షురాలు రజియా బేగం రెడ్డయ్య దస్తగిరి ఖాదర్ వలి రహీమ్ అబూబాకర్ తదితరులు పాల్గొన్నారు

# చిన్న పిల్లలకు అత్యాధునిక వైద్యం

## ప్రముఖ వైద్యులు డా॥ కె. సద్దాంహుస్సేన్



కడప అర్బన్, మేజర్న్యూస్ : కడప నగరంలోని బాలాజీ నగర్లో ఉన్న కె.ఎస్.హెచ్ పురిటి, చిన్న పిల్లల హాస్పిటల్లో మల్టీ ఆర్గాన్ డిస్ఫంక్షన్సిండ్రోమ్ (ఎం.ఓ.డి.ఎస్)తో ఉన్న పురిటి బిడ్డకు వైద్యులు పునర్జీవం పోశారు. వివాహమైన 15 సంవత్సరాలకు లేక లేక జన్మించిన ఆడపిల్ల జన్మించిందని సంతోషించే లోపే శిశువు అవయవాలు పనిచేయడం లేదని తెలియడంతో ఆ దంపతులు విలవిలలాడిపోయారు. చికిత్స అనంతరం నవజాత శిశువు ఆరోగ్యంగా ఉండడంతో వారి సంతోషానికి అవధులు లేవు. మైదుకూరు కు చెందిన శిశు తల్లిదండ్రులు రామకృష్ణ, రోజా, వైద్యులు డాక్టర్ కె.సుమియ తో కలిసి ప్రముఖ ప్రముఖ పురిటి, చిన్నపిల్లల వైద్య నిపుణులు డా.కె.హుస్సేన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణ, రోజా దంపతులకు జన్మించిన ఆడ శిశువుకు అవయవాలు సక్రమంగా పనిచేయడం లేదని వైద్యులు తెలిపారన్నారు. శిశువుకు ఆక్సిజన్ సక్రమంగా అందకపోవడంతో పాటు, ఫిట్స్ వస్తున్నట్లు గమనించా మన్నారు. అలాగే కిడ్నీలు పాడై, ఊపిరితిత్తుల నుంచి రక్తం కారుతున్నట్లు గుర్తించామన్నారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి ఈ వ్యాధిని మల్టీ ఆర్గాన్ దిస్ ఫంక్షన్ సిండ్రోమ్ అని అంటారని తెలుపమన్నారు. వెంటిలేటర్ పై 14 రోజులు, హెచ్.ఎఫ్.ఓ.వి పై 3 రోజులు, కన్వెన్షనల్ వెంటిలేటర్ పై 11 రోజులు ఉంచామన్నారు. వారు ఆస్పత్రికి వచ్చినప్పుడు శిశువు కేవలం 1200 గ్రాములు మాత్రమే బరువు ఉందన్నారు. 650 గ్రాములు బరువు పెరిగి ప్రస్తు తం 1850 గ్రాముల బరువు ఉందన్నారు.శిశువు ఆరోగ్యంగా ఉందని,కళ్ళు తెరిచి చూడడం, తల్లి పాలు తాగడం కూడా చేస్తున్నట్లు చెప్పారు.అనంతరం డా.కె.సుమియ మాట్లాడుతూ ప్రజలు పురిటి బిడ్డలు, చిన్నపిల్లలకు సంబంధించి ఎలాంటి వ్యాధికైనా నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. కె.ఎస్.హెచ్ హాస్పిటల్లో అత్యాధునిక వసతి సౌకర్యాలు, ఆధునిక ఆపరేషన్ థియేటర్లు,ఎన్.ఐ.సి.యు, పి.ఐ.సి.యు సౌకర్యాలు ఉన్నట్లు తెలిపారు. రాయలసీమ ప్రాంతం ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రోజా, రామకృష్ణ దంపతులు డా.హుస్సేన్,డా.సుమియ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో కె. ఎస్.హెచ్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంచి చేసేందుకు మరోసారి సిద్ధం

## కడప ఎంపీ సతీమణి వైఎస్ సమత



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఈ ఐదేళ్ల కాలంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి మంచి చేసిందని, మరోసారి మంచి చేసేందుకు సిద్ధంగా ఉందని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సతీమణి వైఎస్ సమత పేర్కొన్నారు. బుధవారం స్థానిక బొద్దచావిడి వీధి, గురుగువీధి, మేదరవీధి, శ్రీరామనగర్, కాలేజీ రోడ్డు తదితర ప్రాంతాలతో పాటు వేంపల్లె పంచాయతీ పరిధిలోని చింతలమడుగుపల్లి, ఫకీర్ పల్లి, మదీనపురం కాలనీల్లో వైఎస్సార్‌సీపీ విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె తో పాటు శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి సతీమణి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించడంతో పాటు మరోసారి ప్రభుత్వం వస్తే చేపట్టబోయే సంక్షేమ, అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి లకు అత్యధిక మెజార్టీ అందించాలని, ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు యువరాజ్ రెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి, జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రి, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జహాకు బ్రహ్మరథం పట్టిన నీరుగట్టువారిపల్లి వాసులు



మదనపల్లె,మేజర్‌న్యూస్ : ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషాకు నీరుగట్టువారిపల్లి వాసులు బ్రహ్మరథం పట్టారు.బుధవారం ఆయన రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తనయుడు నల్లారి నిఖిలేష్ రెడ్డి,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆధ్వర్యంలో ప్రజాగళం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇందులో భాగంగా వీరికి ఉమ్మడి పార్టీల నాయకులు,కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ నీరుగట్టువారిపల్లిలో చాలా కుటుంబాలు చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు.అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేత రంగం పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందన్నారు.సరైన ఉపాధి లేక,పట్టు చీరలకు డిమాండ్ లేక చాలామంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆరోపించారు.నేతన్న నేస్తం పథకం కొంతమందికి మాత్రమే వర్తిస్తోందని విమర్శించారు.ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేత రంగాన్ని అన్ని విధాలు ఆదుకుంటామన్నారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలు తనకు తెలుసునని,మీ ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చేనేత రంగాన్ని ఆదుకోవడానికి తొలి ప్రాధాన్యతనిస్తానన్నారు.ఇక్కడి ప్రజలు తనపై చూపిన అభిమానం ఎప్పటికీ మరువలేనని త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం పువ్వు గుర్తు, తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో యోగేశ్వర బాబు,సిద్దప్ప, బండి నాగరాజు, రత్నమయ్య, పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణారెడ్డి,చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,జిల్లా సాంస్కృతిక కళల విభాగం నాయకులు డ్యాన్స్ రెడ్డెప్ప,కేవీ నాగరాజు,కమలామర్రి కృష్ణ,రామిశెట్టి ఆంజనేయులు,బండి పవన్ కుమార్,మోడెం శివ కుమార్,రెడ్డి కేశవ,బీజేపీ నాయకులు భువనేశ్వరి సత్య,శ్రీకాంత్,బాలమాలి శేఖర్,జయ,బీడం గురునాథ్ యాదవ్,జీవి నాయుడు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలనలో సరికొత్త ఒరవడిని సృష్టించిన ముఖ్యమంత్రి జగన్

## కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి



మదనపల్లె,మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన పాలనలో సరికొత్త ఒరవడిని సృష్టించారని కురువంక సర్పంచ్ పసుపులేటి చలపతి కితాబునిచ్చారు.మదనపల్లె వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిల విజయం కోసం పంచాయతీలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు.బుధవారం స్థానిక నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందిస్తూ గత ఐదేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని,ఎమ్మెల్యేగా నిస్సార్ అహమ్మదులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు సభ్యులుగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని,ఎమ్మెల్యేగా నిస్సార్ అహ్మదులను గెలిపిస్తేనే నియోజకవర్గ ప్రజలకు మంచి జరుగుతుందన్నారు.పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగిగా నిస్సార్ అహమ్మద్ నిస్వార్ధంగా నియోజకవర్గ అభివృద్ధికి,ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అభయం ఇచ్చారు.అంతేకాకుండా పట్టణంలో పెండింగ్ పనులను పూర్తి చేయాలంటే తిరిగి వైసిపి అధికారంలోకి రావాలన్నారు.వైకాపా ఎమ్మెల్యేని గెలిపిస్తేనే అవుటర్ రింగ్ రోడ్డు,బెంగళూరు రోడ్డుకు బైపాస్ రోడ్డు,మెడికల్ కాలేజీ ,బిటి కాలేజీ యూనివర్సిటీతోపాటు జగనన్న కాలనీలు, సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నిర్మాణం పూర్తవుతాయని ప్రజలకు వివరించారు .కూటమి నాయకులు బూటకపు హామీలతో ఎలాగైనా అధికారం చేపట్టాలని ఉద్దేశ్యంతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని,దీనిని దృష్టిలో ఉంచుకొని వచ్చే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపి ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# బద్వేలు పట్టణంలో మేడే వేడుకలు

## ఏఐటీయూసీ బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్




బద్వేలు మేజర్‌న్యూస్: 138వ మే డే కార్మిక దినోత్సవ సందర్భంగా పలుచోట్ల ఏఐటియుసి బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో పలుచోట్ల కార్మికులతో కలిసి జెండాలను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఇర్ల నాగేష్, మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం రక్తాన్ని చిందించి, పోరాడి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించిన రోజు ఈ మేడే అని, ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం జరుపుకునే పెద్ద పండుగ ఈ మేడే అని, ఎవరు చేయలేని పనులు చేస్తున్న, శాశ్వత పని స్వభావము కలిగిన మునిసిపల్ కార్మికులు ఆశా కార్మికులు అంగన్వాడీ కార్మికులు పర్మనెంట్ చేసేందుకు, అవసరమగు చర్యలను తీసుకోవాలని పాలక ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు అలాగే బద్వేలు పట్టణ జనాభా,విస్తీర్ణము దృష్ట్యా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచి ప్రస్తుతము పనిచేస్తున్న కార్మికుల పైన పెరిగిన అదనపు పని భారాన్ని తగ్గించాలని, కార్మికుల పైన సచివాలయ సెక్రటరీల వేధింపులను ఆపాలని అదేవిధంగా ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులందరికీ పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలి అదేవిధంగా కరోనా కాలంలో పనిచేసిన కార్మికులను ఆప్కాస్ విధానంలోకి తీసుకొని వారిని ఆదుకోవాలి అని అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు జి.ఎల్.నరసింహ రవీంద్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ జెవి రమణ నాయకులు రమణ సుమో వర్కర్స్ యూనియన్ నాయకులు వీరభద్రుడు నజార్ కరిముల్లా నాగేంద్ర తదితర కార్మికులు పాల్గొన్నారు,

# ఆచరణ సాధ్యం కాని హామీలతో ముందుకు వచ్చిన టిడిపి, జనసేన,బీజేపీ



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: ఆచరణ సాధ్యం కాని హామీలతో కూడిన మేనిఫెస్టోతో టిడిపి, బీజేపీ, జనసేన కూటమి ప్రజల ముందుకు వచ్చిందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన స్థానిక వైఎంఆర్ కాలనీలోని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మంగళవారం విడుదల చేసిన ఎన్డీయే కూటమి ఏపీ మేనిఫెస్టో ఆచరణ సాధ్యం కాదని, బిజెపి పార్టీ కూడా దీని పట్ల విముఖత చూపిందని వివరించారు. వైసీపీ తరపున జగన్ మాత్రం కేవలం ఆచరణ చేయగలిగిన అంశాలు మాత్రమే మేనిఫెస్టోలో చేర్చారని స్పష్టం చేశారు. అమ్మఒడి, ఆసరా, చేయూత, నేతన్న నేస్తం, రైతు భరోసా కాకుండా మిగిలినవి గతం నుండి వున్నవే అని తెలిపారు. 2014లో చంద్రబాబు చేసిన వాగ్దానాలే నెరవేర్చలేదని, ప్రస్తుతం దాదాపు 25 రకాల హామీలు ఇచ్చారని, వీటి అమలుకు రాష్ట్ర బడ్జెట్, కేంద్ర నుండి రాష్ట్రానికి వచ్చే వాట, రాష్ట్రానికి వచ్చే నిధులు కలిపిన కూడా సరిపోవని వివరించారు. కేవలం అధికార కాంక్షతోనే బూటకపు హామీలు ఇచ్చారని విమర్శించారు. ప్రజలు అప్రమత్తులై మంచి చేసే వారికే ఓట్లేయాలని సూచించారు.

# రాష్ట్రాన్ని పునర్నించడానికి బాబును మళ్లీ రప్పిద్దాం : మారెడ్డి జయ భరత్ రెడ్డి



సింహాద్రిపురం. మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం లోని హిమకుంట్ల గ్రామంలో సింహాద్రిపురం టీడీపీ మాజీ జడ్పీటీసీ సభ్యుడు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మారెడ్డి రమణ రెడ్డి తో కలిసి బుధవారం పులివెందుల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) సోదరుడు మారెడ్డి జయ భరత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధోగతి పాలయిందని తిరిగి రాష్ట్రాన్ని గాడిలో పెట్టి పునర్నించాల్సిన అవసరం ఉందని అందుకోసం సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశం పార్టీని అకౌంట్ మెజారిటీతో గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రి ని చేసుకోవాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులు పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థిగా మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి)ని, కడప పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా భూపేష్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో హిమకుంట్ల టీడీపీ నాయకుడు మారెడ్డి రమణ రెడ్డి, సింహాద్రిపురం మండల టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే వేడుకలు



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : నగర పంచాయతీ పరిధిలోని నాలుగు రోడ్ల కూడలి నందు బుధవారం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌యుసి సీనియర్ నాయకులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏమి సుబ్బారెడ్డి, భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు సాకే రాధా కృష్ణ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మికులు తమ హక్కుల కోసం నినాదించిన రోజు మే డే అని గుర్తు చేశారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఆందోళన సిద్ధపడాలని అప్పుడే కార్మిక హక్కులు కాపాడబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఎల్ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.